ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం | క్రొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శుక్రవారం 3 ఏప్రిల్ 2026
సంపుటి: 28 సంచిక: 12
Friday 3 April 2026
Vol.No 28 Issue No .12
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

## సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల

హైదరాబాద్,ఏప్రిల్2 :ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి . సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం.ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్ధతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన– ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల



పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

## సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

- 2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందు తీసుకెళుతున్న సిఎం
- తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



రంగారెడ్డి,ఏప్రిల్2 : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో మిగతా2లో..

## రాష్ట్రప్రజలకు కెసిఆర్

- హనుమత్ జయంతి శుభాకాక్షలు



హైదరాబాద్,ఏప్రిల్2 : రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రమూర్తి భక్తుడుగా, మిగతా2లో..

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

- కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం
- ఎటిఎంలా ప్రాజెక్టును వాడుకున్న కెసిఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్
- అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,ఏప్రిల్2 : రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో మిగతా2లో..

## భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

- అక్రమాలకు ఇక చెక్
- నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు
- పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక
- మంత్రి పొంగులేటి స్పష్టీకరణ

రంగారెడ్డి,ఏప్రిల్2 : రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం



మిరాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం రెండో విడతకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిరాయిపల్లి పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పథకంపై స్పష్టతనిచ్చారు. ఈ నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పక్రియను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా మిగతా2లో..

## ఫ్యూచర్ సిటీలో పనులు పరిశీలించిన సిఎం రేవంత్



మిగతా2లో..

## అమరావతిని సకాలంలో పూర్తి చేసి చూపాలి

- తెలంగాణకు కేంద్రం మొండి చేయి చూపడం సరికాదు
- రాజ్యసభలో ఎంపి రేణుకా చౌదరి వ్యాఖ్య



న్యూఢిల్లీ,ఏప్రిల్2 :ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై రాజ్యసభలో వాడివేడిగా చర్చ జరిగింది. గురువారం నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ మిగతా2లో..

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

- అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత



హైదరాబాద్, ఏప్రిల్2 : కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు మిగతా2లో..

## అమరావతిలో రైతులతో సిఎం చంద్రబాబు భేటీ

- అన్‌స్టాపబుల్ అమరావతి అంటూ ప్రకటన
- జగన్ మావిగన్ వ్యాఖ్యలపై మండిపాటు
- శిలాఫలకం వద్ద సాష్టాంగ ప్రణామం



అమరావతి,ఏప్రిల్2 : అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు మిగతా2లో..

## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

- పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు



సంగారెడ్డి,ఏప్రిల్2 : కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా మిగతా2లో..

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

- ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు



న్యూఢిల్లీ,ఏప్రిల్2 : అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి మిగతా2లో..

## అమరావతికి ఆమోదముద్ర

- రాజ్యసభలోనూ ఏకగ్రీవం
- బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం
- రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల

న్యూఢిల్లీ,ఏప్రిల్2 :ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో..



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని మిగతా2లో..

## అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం

- కుట్రలు, కుతంత్రాలకు ఇక చెక్ పడినట్లే
- అమరావతి బిల్లుపై పవన్ హర్షం



అమరావతి,ఏప్రిల్2 : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన మిగతా2లో..

# కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం

చిక్కులన్నింటినీ అధిగమించి.. నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతి అజేయమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. అమరావతి ఇక అజేయమని, అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు'. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పక్షాలు నిర్వహించే సంబరాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, పార్టీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించి అమరావతి విజయోత్సవాన్ని జరుపుకోవాలి' అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. లోక్‌సభ అనంతరం రాజ్యసభలోనూ బిల్లు నెగ్గడంతో రాజధానిగా అమరావతికి ఇక ఎదురులేదని, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించ దగ్గ శుభపరిణామమని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ అమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుంది. లోక్‌సభలో ఈ బిల్లుకు మద్దతు తెలియజేసిన ఇతర పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు. అమరావతికి చట్టబద్ధత లభించడం జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు గొప్ప గుణపాఠం నేర్పిస్తారు.

## సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# రాష్ట్రప్రజలకు కెసిఆర్

బలం, జ్ఞానం, వాక్చాతుర్యం అన్నీకలిసి, అరుదైన వ్యక్తిత్వం కలిగిన జ్ఞానిగా, హిందూ పురాణాలు హనుమంతుడిని కీర్తిస్తాయని కేసీఆర్ తెలిపారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్టు అంజనీ సుతుడు జ్ఞానినాం అగ్రగణ్యం., అంటే జ్ఞానుల్లో అత్యున్నతుడు..అని కేసీఆర్ పేర్కొన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు అన్నట్టు 'న వాక్యదోషం నచ అపశబ్దం'..అంటే., ఎటువంటి దోషాలు లేని భాషతో, ఉచ్చారణతో, వ్యాకరణం మీద పట్టుతో వాక్ శుద్ధితో ప్రసంగించే గొప్ప వక్త హనుమంతుడు అని కేసీఆర్ కొనియాడారు. ధర్మరక్షణ కోసం, తాను నమ్మిన శ్రీ రామునికి తన శక్తినంతా ధారపోసి, ఎటువంటి ప్రతి ఫలాపేక్ష లేకుండా, ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలమీద మోసిన బలశాలి, వినయానికి ,విజయానికి మార్గదర్శి, మృదుస్వభావి శ్రీ ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు. జ్ఞానం వాక్చాతుర్యం బలం భక్తి వినయం అన్నీ కలెగలిసిన సంపూర్ణ వ్యక్తిత్వం హనుమంతుడికే సాధ్యం అన్నారు. వారి ఆచరణ ఎల్లకాలం ఆదర్శనీయమని, నేటి యువతరానికి ఆచరణీయమని కేసీఆర్ తెలిపారు. ఆదర్శవంతమైన ఆలోచనలతో, దూరదృష్టితో, తమ జీవితాలను తీర్చిదిద్దుకునే శక్తిని హనుమంతుడు రాష్ట్ర ప్రజలకు అందించాలని, ప్రగతి తిరిగి పుంజుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని కేసీఆర్ ప్రార్థించారు.

## ఫ్యూచర్ సిటీలో పనులు పరిశీలించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్2 : కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గరువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

## అమరావతిని సకాలంలో పూర్తి చేసి చూపాలి

క్రమంలో బిల్లుపై ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పెట్టరా పేరు అమరావతి.. పిలవరా కమరావతి అని... గతంలోనే మాజీ సీఎం జగన్ కు చెప్పానని అన్నారు. 12ఏళ్ళ తర్వాత ఈ బిల్లు సభకు రావడం బాధాకరమని..పాలసీ పెరలాసిస్ కారణంగా ఏపీ 12 ఏళ్ళు నష్టపోయిందని అన్నారు. ఇది అమరావతి రైతుల విజయమని..ఎంత వేధించినా రైతుల నిరసన ఆగలేదని అన్నారు. అమరావతికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని రేణుక చౌదరి అన్నారు. విభజన హామీలు 12 ఏళ్ళ పాటు విస్మరించారని.. దుగ్గరాజపట్నం, కడప స్టీల్ ప్లాంట్ ను ముగిసిన అధ్యాయం చేశారని అన్నారు. బిల్లు పెట్టడం కాదు.. సమయానికి అమలు చేసి చూపించాలని అన్నారు. ఏపీ తెలంగాణ మధ్య రూ. లక్షా 47 వెల కోట్ల ఆస్తుల పంపకాలు జరగలేదని అన్నారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలు ఆడుకుంటోందని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం నిలబెట్టుకోలేదని..రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వలేదని అన్నారు . రాజకీయ అవసరాల కోసమే ఏపీకి విభజన హామీలు అమలు చేస్తున్నారని.. తెలంగాణకు మాత్రం మొండి చెయ్యి చూపిస్తున్నారని అన్నారు.

## భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించారు. చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ పక్రియ కొనసాగుతుందని.. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితాపై అధికారులు కసరత్తు పూర్తి చేయనున్నారు..తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, కోటి మంది మహిళలను 'కోటీశ్వరులుగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇది ప్రజలకు భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరుస్తుందని వివరించారు. భూమి రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం అన్నారు.

# అమరావతికి ఆమోదముద్ర

అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

# అమరావతిలో రైతులతో సిఎం చంద్రబాబు భేటీ

ఆమోదంపై ఉద్దండరాయునిపాలెంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సతీసమేతంగా వెళ్లిన సీఎం చంద్రబాబుకు అక్కడి రైతులు, మహిళలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఉద్దండరాయునిపాలెంలో శంకుస్థాపన శిలాఫలకాన్ని సీఎం పరిశీలించారు. అమరావతిలో పవిత్ర నీరు, మట్టి ప్రదేశం వద్ద చంద్రబాబు మోకరిల్లారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అమరావతికి వచ్చింది తాత్కాలిక ఇబ్బందులేనని, ఇక అపజయం లేదని అన్నారు. రైతుల ఐకమత్యమే అమరావతిని గెలిపించింది. ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని తయారు చేస్తాం. తెలుగు జాతి గౌరవం, గుండె అమరావతి. వైకాపాకి ఇంకా జ్ఞానోదయం కలగలేదు. వైకాపా పీడ రాష్ట్రానికి విరగడ కావాల్సి ఉందన్నారు.. మావిగన్ అంటూ జగన్ కొత్త పదం తీసుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటో డిక్షనరీలో చూశాను. నాకెక్కడా దాని అర్థం దొరకలేదు. అమరావతిని చంపాలనుకున్న వైకాపా.. బాగుపడే సమస్యే లేదు. వాకౌట్ చేసిన వైకాపాను.. ప్రజలు బ్లాకౌట్ చేయాలి. వైకాపా చేసినంత నీతిమాలిన రాజకీయం ఎప్పుడూ చూడలేదు. అమరావతి, విశాఖ, తిరుపతి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం.

ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా మాట ఇస్తున్నా. అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. అజరామరం అంటూ ప్రకటించారు. అమరావతికి ఘనమైన చరిత్ర ఉంది. వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలూ బిల్లుకు మద్దతిచ్చాయి. అమరావతితో నాకు చాలా ఎమోషన్ ఉంది. కుట్రలు, విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కొని రాజధాని సంపాదించుకున్నాం. జగన్ మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. రాజధానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. ఇది రాజధాని కాదు.. ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం. కుట్రలు, విధ్వంసకర పరిస్థితుల్లో రాజధాని సంపాదించుకున్నాం. అమరావతికి గెలుపే తెలుసు.. ఓటమి అంటే ఏమిటో తెలియదు. మీ ఐకమత్యంతో రాజధానిని గెలుచుకున్నాం. అమరావతి చరిత్రలో మీ ప్రతాపం, పట్టుదల చూపించారు. చరిత్ర ఉన్నంతవరకు అమరావతి ఉంటుందని చంద్రబాబు అన్నారు.

# గ్రామీణాభివృద్ధికి కేంద్రం పెద్దపీట


**- పంచాయితీ నిధుల విడుదలే సాక్ష్యం**
**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్2 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నిధులు విడుదలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీల కోసం రూ.619.85 కోట్లు విడుదల చేయడాన్ని స్వాగతించారు కేంద్ర మంత్రి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రాన్ని అక్షరాలా ఆచరణలో పెడుతూ ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. కేంద్రం విడుదల చేసిన రూ.619.85 కోట్ల నిధుల్లో రూ.371.91 కోట్లు టైడ్ గ్రాంట్, రూ.247.94 కోట్లు అన్ టైడ్ గ్రాంట్ కింద ఉన్నాయన్నారు. టైడ్ గ్రాంట్ నిధులతో గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, వర్షపు నీరు సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు వంటి అనేక పనులు చేయవచ్చన్నారు. అన్ టైడ్ గ్రాంట్ నిధులను మాత్రం స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామ సభల్లో నిర్ణయం తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం.. గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందిన వెంటనే ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖలు 10 పని దినాలలోపు సంబంధిత గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే బదిలీ చేయాల్సి ఉంటుంది. అంతకుమించి ఆలస్యం జరిగితే రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాల కోసం తీసుకున్న మార్కెట్ రుణాలు/రాష్ట్ర అభివృద్ధి రుణాల(÷ూఆఒ)పై చెల్లిస్తున్న వడ్డీ రేటు ప్రకారం గ్రామ పంచాయతీలకు వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే కేంద్రం విడుదల చేసిన నిధులకు సమానంగా మ్యాచింగ్ గ్రాంట్లు విడుదల చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. తాజాగా 2025-26కు సంబంధించి రూ.619.85 కోట్లను మొదటి విడత కింద విడుదల చేసింది. ఇక, 16 ఆర్థిక సంఘం కింద 2026-27 నుంచి 2030-31 మధ్య కాలంలో తెలంగాణలోని గ్రామ పంచాయతీలు రూ.9,968 కోట్లను గ్రాంట్ రూపంలో కేంద్రం నుంచి పొందనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం సకాలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించని కారణంగా.. రెండేళ్ల పాటు (2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన) నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగిన తర్వాత కేంద్రం వాటిని విడుదల చేసింది. తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులనూ కేంద్రం విడుదల చేసింది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించాయి. అయినప్పటికీ.. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించగానే నిధులను విడుదల చేసింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను రేండెళ్లపాటు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్ల పాలనతో రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొచ్చింది. ఇకపైనా ఎప్పటికప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పిస్తే తదనుగుణంగా నిధులను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అంటూ ప్రకటన జారీ చేశారు.

## కమిషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

**ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్,ఏప్రిల్2 : ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపెనీయా..? అని మండిపడ్డారు. రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల




దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు. కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమిషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

# చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. ÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

# సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు

**- మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగుల అరెస్ట్**

ఖమ్మం,ఏప్రిల్2 : సత్తుపల్లి సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ కేసులో సీఆర్‌వోలు ఓర్సు కృప, మంద శ్రీహరిబాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సత్తుపల్లి సీఐ శ్రీహరి అరెస్టు చేశారు. ఈ కేసులో ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగప్రియ, చంద్రుగొండకు చెందిన బ్యాంక్ మేనేజర్ అఖిల్ అబ్దుల్ ఇప్పటికే అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే, విచారణ సందర్భంగా తాజాగా అరెస్టయిన ముగ్గురు నిందితులు వారికి సహకరించినట్లు తేలింది. ఈ మేరకు ఓర్సు కృప, మంద శ్రీహరి బాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సీఐ శ్రీహరి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. కాగా, రూ.549.95 కోట్లు దోచుకున్న కేసులో వీరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులంతా అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో చేతులు కలిపినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు, బెట్టింగ్, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, క్రిఎ÷-టో కరెన్సీ వంటి మోసాలకు నిందితులు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి 24 మందిపై కేసు నమోదు కాగా ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు.

## యువకుడిపై గంజాయి బ్యాచ్ దాడి

హైదరాబాద్,ఏప్రిల్2 : మైలార్‌దేవ్‌పల్లిలో గంజాయి గ్యాంగ్ ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. స్థానికంగా ఉంటున్న వారి పట్ల ఈ గ్యాంగ్ అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు దాడులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తోంది. తాజాగా మరోసారి రెచ్చిపోయిన గంజాయి గ్యాంగ్ ఓ యువకుడిపై విచాక్షణారహితంగా దాడి చేసింది. శాస్త్రీపురంలో ఫహాద్ అనే యువకుడిపై కత్తులు, రాడ్స్‌తో దాడి చేసింది గంజాయి బ్యాచ్. తీవ్రంగా గాయపడిన ఫహాద్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. అయితే యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పాతకక్షల నేపథ్యంలో ఫహాద్‌పై ఈ గ్యాంగ్ దాడి చేసినట్లు తెలుస్తోంది. షానవాజ్, షాబాజ్‌తో పాటు మరో ముగ్గురు దాడి చేసినట్లు పోలీస్ స్టేషన్‌లో యువకుడి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో హత్యాయత్నం కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. యువకుడిపై గంజాయి బ్యాచ్ దాడి ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.

## 10మంది గంజాయి బ్యాచ్ అరెస్ట్

కరీంనగర్,ఏప్రిల్2 :గంజాయి వినియోగంపై నార్కోటిక్స్ ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం బిగిస్తున్నారు. వరుస రైడ్లతో గంజాయి స్మగ్లర్లకు నిద్రలేకుండా చేస్తున్న పోలీసులు.. గురువారం కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో స్పెషల్ రైడ్స్ నిర్వహించారు. ప్రాంతీయ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్స్, స్థానిక పోలీసులు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో 10 మంది గంజాయి వినియోగదారులు పట్టుబడ్డారు. నిందితులకు నిర్వహించిన పరీక్షల్లో పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు అప్పగించారు.

# సంపాదకీయం


## జగన్.....చపలచిత్త రాజకీయాలు!

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.ఎ.

## సర్వాయి పాపన్న జీవితం భావితరాలకు ఆదర్శం

### వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శవంతమైనదని ఆయన చూపిన అడుగుజాడల్లో నడవాలని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం జిల్లా బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి. ఒ. సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్య నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. సర్దార్ పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గౌడ కులస్తులు సమైక్యంగా ఉండి సర్దార్ పాపన్న సూచించిన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. గౌడ సంఘం నాయకుల కోరిక మేరకు గౌడ విద్యార్థులకు వసతి గృహం నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఒక ఎకరం స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతకు ముందు వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిజాం



నిరంకుశత్వాన్ని, అన్యాయాన్ని ఎదిరించి సర్దార్ పాపన్న గౌడ్ వీరుడిగా నిలిచారని గుర్తు చేశారు. వనపర్తి పట్టణంలో గౌడ్ కులస్తులకు ఒక ఎకరా స్థలం కేటాయించాలని స్థానిక శాసన సభ్యులను కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్, బి.సి.సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యశ్వంతరావు పేటలో గ్రామసభ కార్యక్రమం ఏర్పాటు

జగిత్యాల /బుగ్గారం :02 ఏప్రిల్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావు పేట గ్రామంలో గురువారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ గ్రామ సభ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ప్రధాన సంక్షేమ పథకాల గురించి ఎంపీడీవో అధికారులు ఎమ్మార్వో అధికారులు పాల్గొని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గురించి వివరిస్తూ ప్రజలకు ఎలాంటి లోటుబాట్లు ఉన్న సరి చేస్తామంటూ ఇంతవరకు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొత్త రేషన్ కార్డులు దివ్యాంగులకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోట రైస్డ్ వెహికల్స్, అందించడం జరిగింది. సన్నబడ్లకు 500 బోనస్ క్వింటలకు ఒక్కంటికి ఇలాంటి లాభదాయకమైనటువంటి ఎన్నో ఉచిత పథకాలు అందిస్తున్నది. ఈ మధ్యలో మహిళా సంఘాలకు కార్యక్రమ వేషాలకు నూతన భవన నిర్మాణాలు కూడా అందిస్తున్నదంటూ తెలియజేశారు. గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధి కొరకు ఏం ఏమి




లోటుబాట్లు అవసరం ఉన్నా సంబంధిత అధికారులకు ఆన్లైన్లో అప్లై చేసుకుని లబ్ధి పొందాలంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉరిమెట్ల లక్ష్మి బుచ్చయ్య, ఉప సర్పంచ్ కోల శ్రీనివాస్ గ్రామ వార్డ్ మెంబర్స్ ఎంపీడీవో అధికారులు ఎమ్మార్వో అధికారులు అంగన్వాడి ఆశ వర్కర్లు వివో మేడం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసిన జిల్లా పశు వైద్యాధికారి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి వనపర్తి జిల్లా నూతన పశువైద్య శాఖ అధికారిగా (డీవీఏవో) బాధ్యతలు చేపట్టిన వెంకటయ్య గౌడ్ గురువారం స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి, పూలమొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. మార్చి 31న పదవీ విరమణ చేసిన డాక్టర్ కె. వెంకటేశ్వర్ రెడ్డి స్థానంలో తాను బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. జిల్లాలో పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను రైతులకు చేరువ చేస్తూ, పశువైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వెంకటయ్య గౌడ్ తో పాటు వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## చరిత్రలో నిలిచే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



తెలకపల్లి, ఏప్రిల్ 2 (విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చరిత్రలో నిలిచే విధంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు తెలకపల్లిలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొని ఆయన మాట్లాడారు ఇందిరమ్మ ఇల్లు, రోడ్లు తాగునీరు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు అదేవిధంగా కొత్తగా అమలు చేయబోయే కుటుంబ బీమా, అంగన్వాడి కేంద్రాల నుంచి మొదలుకొని పాఠశాలను పాఠశాలలు ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థుల వరకు అమలు చేయబోయే టిఫిన్స్, మధ్యాహ్న భోజనం తదితర పథకాలు అమలు చేయబోతున్నామని వివరించారు నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు సర్పంచి కొమ్ము శేఖర్, ఉప సర్పంచ్ శ్రీను, ఈవో భాస్కర్ ,ఎంపీడీవో శ్రీనివాసులు, సీఈఓ ధర్మవీర్, కాంగ్రెస్ నాయకులు మామిళ్ళపల్లి యాదయ్య, భాస్కర్ రెడ్డి, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ప్రతి గడపకూ అభివృద్ధి ఫలాలు అందాలి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చి అభివృద్ధి ఫలాలను అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు. ప్రణాళికా సంఘం ఉ పాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చి అభివృద్ధి ఫలాలను అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈరోజు సీఎం రేవంత్ నిర్ణయం మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లాలోని 268 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. గ్రామంలో ప్రజలకు జరిగిన మంచిని తెలియజేయడమే కాకుండా, ఇంకా గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాల విషయాలని గ్రామసభ ముందు ఉంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళా శక్తి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్, ఉచిత చీరల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలను అందుకుంటుందన్నారు. తన స్వగ్రామమైన జయన్న



తిరుమలాపూర్ లో 98 మంది రైతులకు గాను మొత్తం రూ. 85.63 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 364 మంది రైతులకు గాను 846 ఎకరాలకు రూ. 50.82 లక్షలను పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను అందించడం జరిగిందన్నారు. గ్రామంలో మొత్తం 436 రేషన్ కార్డులు ఉండగా కొత్తగా 36 రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు. పేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండా ఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో 214 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కృషి వల్ల ప్రస్తుతం చెరువులు కుంటలు నిండుగా నిండి భూగర్భ జలాలు పెరిగి బోర్లు రీఛార్జి అయినట్లు తెలిపారు. వీరికే కాకుండా రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు గ్రామసభలో తమకు కావాల్సిన సంక్షేమ పథకాలకు హెల్ప్ డెస్క్ వద్ద అర్జీలు పెట్టుకోవచ్చు అని సూచించారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే జయన్న తిరుమలాపూర్ గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, నిర్మాణం చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న పాఠశాలలు పదో తరగతి వరకు అప్డేట్ చేసి ఉన్నత పాఠశాల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలని చదివించడం ద్వారానే మంచి, అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాపులను లేకుండా చేసేందుకు మహిళలు అందరూ నడుం బిగించాలని సూచించారు. తిరుమలాపురం గ్రామానికి జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు లభించే విధంగా నూతన పాలకవర్గం పరిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించింది, ఏ విధమైన అభివృద్ధి చేసింది అనే విషయాలను ప్రజలకు వివరించడమే కాకుండా, ఇంకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకునేందుకే ఈ గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా రూ. 480 కోట్లతో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా 1.75 లక్షల మంది రైతులకు రూ. 250 కోట్లతో రైతు భరోసా అందించడం జరిగిందన్నారు. తిరుమలాపూర్ గ్రామం విషయానికి వస్తే గ్రామంలో 12 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 129 మంది రైతుల నుంచి 2025-26 ఖరీఫ్ పంట కొనుగోలు చేసి రూ. 1.55 లక్షలు రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు. 262 మంది మహిళలకు ఏకరూప చీరలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 24 మహిళా స్వయం సహాయక సంఘాలకు ఏడు లక్షల రూపాయల వడ్డీలేని రుణాలు చేయడం జరిగిందన్నారు. వారికి గ్రామానికి కావాల్సిన తాగునీటి వసతి, సిసి రోడ్లు, డ్రైనేజీలు వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇంకా సంక్షేమ పథకాల లబ్ధి కావాల్సిన వారు గ్రామసభ హెల్ప్ డెస్క్ లో అర్జీ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డిపిఓ ఓ సుధీర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి గోపాల్, ఉప సర్పంచ్ రాజు, గ్రామ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు సాదర వీడ్కోలు పలికిన అధికారులు



కడప,ఏప్రిల్ 02: (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసినగౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వై ఎస్ ఆర్ కడప జిల్లా పర్యటన ముగించుకొని గురువారం ఉదయం 10.25 గం.లకు ప్రత్యేక హెలికాప్టర్ లో హైదరాబాదుకు బయలుదేరగా సాదర వీడ్కోలు లభించింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,కర్నూలు రేంజ్ డి ఐ జీ కోయా ప్రవీణ్,ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్,జెసి డా.నిధి మీనా, రాజం పేట సబ్ కలెక్టర్ భావన,టి డి పి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి,కడప ఆర్ డి ఓ మురళీ అధికారులు,ప్రజా ప్రతినిధులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు

## అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతు ప్రధాని మోదీకి మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు



అమరావతి,ఏప్రిల్ 02,(విజన్ ఆంధ్ర)ఐదుకోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంటులో పూర్తి మెజారిటీతో ఆమోదం లభించేందుకు కృషి చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకు ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, అమరావతి రాజధాని అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆశయాలను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. అమరావతి నిర్మాణం వేగవంతం అవుతుందని, రాష్ట్ర అభివృద్ధికి ఇది బలమైన పునాది అవుతుందని అభిప్రాయపడ్డారు

## సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేర్చాలి

### అదనపు కలెక్టర్ డా. శ్రీజ

ఖమ్మం, ఏప్రిల్- 2 ( విజన్ ఆంధ్ర )సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని అన్నారు

# ప్రజా పాలనతోనే గ్రామాల ప్రగతి

## సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి
### బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు



నిజామాబాద్, ఏప్రిల్ 02 :( విజన్ ఆంధ్ర) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి సుజయ్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికై వార్డు సభ

రాయికల్: ఏప్రిల్ 02: ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గురువారం రోజున రాయికల్ పట్టణము 4వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య-శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన వార్డు సభ నిర్వహించడం జరిగినది.ఇట్టి సభలో వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది.అలాగే ప్రజల నుండి వివిధ రకాల అభివృద్ధి పనులకు సంబంధించిన సలహాలు సూచలను,ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది.ఇట్టి వార్డు సభ కు ప్రత్యేక అతిథులు గా మున్సిపల్ కమీషనర్ కె.నాగరాజు,తహశీల్దార్ నాగార్జున,ఎంఈవో రాఘవులు,సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్ రావు,హౌసింగ్ ఏఈ తిరుమల,వార్డు అధికారి బి.రాకేష్ రావు,ఆర్.పి రిజ్వాన,ఏ ఎన్ ఎం విజయ లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ సుమలత,రజిత,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి
### ఒకే రోజు 268 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించడం చారిత్రాత్మకం
### ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకే గ్రామసభలు
### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
### ఏదులలో నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల మన్ననలు చూరగా ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.హౌగురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా ఏదుల మండలం ఏదుల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు తెలంగాణ గీతాలాపన చేసి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు. గ్రామంలో అమలు చేసిన వివిధ ప్రభుత్వ పథకాలు వాటిని పొందిన లబ్ధిదారుల వివరాలను అధికారులు చదివి వినిపించారు. గ్రామంలో రైతు రుణమాఫీ పొందిన లబ్ధిదారులు, జరిగిన రుణమాఫీ మొత్తం, రైతు భరోసా, వరి ధాన్యం సేకరణ చెల్లించిన నగదు, మొత్తం రేషన్ కార్డులు, కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు, ఇంకా మంజూరు చేయాల్సి ఉన్న వివరాలు, స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన వడ్డీ లేని రుణాలు, చేయూత పెన్షన్ల లబ్ధిదారులు, ఉచిత చీరల పంపిణీ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించిన పనిదినాలు, మంజూరు అయిన వేతనం, చేపట్టిన పనులు, అంచనా విలువ తదితర అంశాలను లబ్ధిదారుల పేర్లతో సహా చదివి వినిపించారు. గ్రామంలో ఉన్న ప్రజల



సమస్యలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల బాధ్యతల పై గ్రామ సభలో చర్చించారు.హౌఎమ్మెల్యేహౌమాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గొప్ప కార్యక్రమమని, ఒకే రోజు జిల్లాలోని 268 గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. గ్రామంలో ప్రజలకు జరిగిన మంచిని తెలియజేయడమే కాకుండా, ఇంకా గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాల విషయాలని గ్రామసభ ముందు ఉంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళా శక్తి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్, ఉచిత చీరల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలను అందుకుంటుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు. దాంతో పాటుగా రైతులకు రూ. 21 వేల కోట్లతో రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించింది అన్నారు. ఇవే కాకుండా యంగిండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం అందించిందన్నారు. ఏదుల గ్రామంలో 303 మంది రైతులకు గాను మొత్తం రూ. 2.77 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో మొత్తం 1351 రేషన్ కార్డులు ఉండగా కొత్తగా 192 రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు. పేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండాహౌహౌఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో 489 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు. త్వరలోనే కొత్తగా పెన్షన్లను కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. త్వరలోనే ఏదుల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం, గురుకుల పాఠశాల, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు కూడా అడుగులు ముందుకు పడేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏదుల మండల కేంద్రంలో గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి నూతన బస్టాండును నిర్మించేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కలెక్టర్ ద్వారా పాఠశాల భవన నిర్మాణం కోసం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. హౌజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించింది, ఏ విధమైన అభివృద్ధి చేసింది అనే విషయాలను ప్రజలకు వివరించడమే కాకుండా, ఇంకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకునేందుకే ఈ గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ. 480 కోట్లతో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా 1.75 లక్షల మంది రైతులకు రూ. 250 కోట్లతో రైతు భరోసా అందించడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రభుత్వం విద్యార్థుల ఆకలి తీర్చేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమల్లోకి తీసుకురానన్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎదుల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా ఏదుల మండలంలో రైతుల విజ్ఞప్తి మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏదుల గ్రామం విషయానికి వస్తే గ్రామంలో 36 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 450 మంది రైతుల నుంచి 2025-26 ఖరీఫ్ పంట కొనుగోలు చేసి రూ.6.19 లక్షలు రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు. 670 మంది మహిళలకు ఏకరూప చీరలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 82 మహిళా స్వయం సహాయక సంఘాలకు 11.13 లక్షలు రూపాయల వడ్డీలేని రుణాలు చేయడం జరిగిందన్నారు.హౌఇంకా సంక్షేమ పథకాల లబ్ధి కావాల్సిన వారు గ్రామసభ హెల్ప్ డెస్క్ లో అర్జీ ఇవ్వాలని సూచించారు. నూతన తహసిల్దార్ కార్యాలయ భవనం ప్రారంభం ఎదుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి నూతన భవనంలో పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గేదెల కొత్త మండలం కోసం ప్రభుత్వ భవనాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అయినప్పటికీ మండల తహసిల్దార్ కార్యాలయం తొందరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ రూ. 32 లక్షలు తన సొంత నిధులతో భవనాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. ఇక మండల ప్రజలందరికీ కొత్త తహసీల్దార్ భవనం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు ముబీనా, మల్లికార్జున్, గ్రామ సర్పంచ్ పరశురామ్, ఇతర అధికారులు ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనానికి 'భరోసా' కేంద్రం

### ప్రజా సేవలకు నూతన దిశ..
### పునరుద్ధరణ పనులను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలోని అద్దె భవనంలో కొనసాగుతున్న భరోసా కేంద్రాన్ని డీఎస్పీ కార్యాలయం పక్కన ఉన్న ఎస్పై పాతనివాస భవనానికి మార్చేందుకు చేపడుతున్న మరమ్మత్తు పనులను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి గురువారం స్వయంగా భరోసా భవనం పనులను పరిశీలించి, మరమ్మత్తులు, అవసరమైన సదుపాయాల కల్పన, సిబ్బందికి అనుకూలమైన వాతావరణం వంటి అంశాలను ఎస్పీ సమీక్షించారు. భరోసా కేంద్రం కార్యకలాపాలు సమర్థవంతంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండదు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోనే నిర్వహించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించగలుగుతామని భరోసా కేంద్రం వంటి ప్రజలకు నేరుగా సేవలందించే ముఖ్య కేంద్రాలు మరింత సౌకర్యవంతమైన, భద్రమైన వాతావరణంలో పనిచేయడం అత్యంత అవసరం. ఈ మార్పుతో సేవల నాణ్యత పెరగడమే కాకుండా, ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రతి సేవను బాధ్యతతో, సమర్థవంతంగా అందించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారుని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ, భరోస ఎస్సై, అంజద్, వనపర్తి పట్టణ 2వ ఎస్సై, శశిధర్, భరోసా కోఆర్డినేటర్, శిరీష తదితరులు ఉన్నారు.

## ప్రతి యువకుడు హనుమంతుడిలా మారాలి పలు ఆలయాలను దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ ఏప్రిల్02:(విజన్ ఆంధ్ర )ప్రతి యువకుడు హనుమంతుడిలా మారాలని, నిజాయితీగా ఉంటూ ధర్మాన్ని నిలబెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు. హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం సారంగాపూర్, నీరుగొండ హనుమాన్ ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ పవిత్రమైన రోజు మనమందరము ఒక సంకల్పం చేయాలని, సమాజ సేవలో ముందుండాలన్నారు. ధర్మ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఇది ఒక పండుగ మాత్రమే కాదని, మనలోని శక్తిని మేల్కొలిపే రోజు అన్నారు. శ్రీరాముడి సేవలో హనుమంతుడు చూపిన అంకితభావం, నిజాయితీ, ధైర్యం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం అన్నారు. భక్తి, బలం, నిబద్ధతకు ప్రతీకైన ఆంజనేయస్వామి అందరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఇందూరులో నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర తెలంగాణలోనే అతిపెద్ద శోభాయాత్రగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో



బీజేపీ నాయకులు ఇల్లెందుల ప్రభాకర్, పుట్ట వీరేందర్, మాయావార్ కృష్ణ, పవన్ ముందడ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర

### జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్
### అడుగడుగునా భారీ బందోబస్తు

నిజామాబాద్ ఏప్రిల్ 02:(విజన్ ఆంధ్ర)హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలో నిర్వహించిన శోభాయాత్ర గురువారం మధ్యాహ్నం ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ మందిరం వద్ద శోభాయాత్రను నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ గుప్త జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ హనుమాన్ భక్తులతో జై హనుమాన్ నినాదాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.




నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. అడుగడుగునా పోలీస్ నిఘ మధ్య శోభాయాత్ర ఘనంగా సాగింది. జై హనుమాన్ నినాదాలతో నిజామాబాద్ నగర పురవీధులు మార్మోగాయి. హనుమాన్ శోభాయాత్ర సాగే ప్రాంతాలలో భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు, పండ్లు, ఆహార పొట్లాలను , పండ్ల రసాలు, నిమ్మరసాలను అందజేశారు.

## హనుమాన్ జయంతి శోభయాత్ర సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ఏప్రిల్02:( విజన్ ఆంధ్ర)నిజామాబాద్ నగరంలో గురువారం హనుమాన్ జయంతి శోభయాత్ర కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని , ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ఎప్పటికప్పుడు ట్రాఫిక్ డైవర్షన్ చూడాలని , సిబ్బందికి ఎలాంటి సమాచారం తెలిసిన సంబంధిత పై అధికారులకు తెలియజేయాలని ప్రజలు ఈ శోభాయాత్రను చక్కగా సద్వినియోగం చేసుకునే విధంగా సంబంధిత పోలీస్ సిబ్బంది చూడాలని, సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంగా అమలు చేసి ప్రజలు ప్రశాంతంగా పండుగను జరుపుకునేలా, చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , ఎస్.ఐ సంతోష్ రెడ్డి , ఐటీ కోర్ ఎస్సై నిషిత్, సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఆర్.టి.సి. ఆదిలాబాద్ ఆర్.యం.గా విధులు చేపట్టిన విజయభాను



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 2, (విజన్ ఆంధ్ర) ఆర్టీసీ ఆదిలాబాద్ ఆర్.యం.గా విజయ భాను బాధ్యతలు చేపట్టారు.అనంతరం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో.. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ కు పూల బొకే అందించినారు. గతం లో ఆర్.యం.గా పనిచేసిన భవాని ప్రసాద్ కు వీడ్కోలు పలికారు.. ఈ కార్యక్రమంలో ... డిప్యూటీ ఆర్ ఎం (ఆపరేషన్స్) డి శ్రీహర్ష , మరియు డిప్యూటీ ఆర్ ఎం (మెయింటెనెన్స్) ఎస్ రామయ్య మరియు డిపో మేనేజర్ ఆదిలాబాద్ జి ప్రతిమారెడ్డి, ఉన్నారు..

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 2, (విజన్ ఆంధ్ర): ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్ళబస్తీలోని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్,పోచలు, కృష్ణ, విఘ్నేష్, అంజి,ప్రవీణ్, వెంకటేష్, బాబు, కిషోర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ఉద్దేశ్యం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 02,(విజన్ ఆంధ్రా); గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామ పంచాయతీ భవన ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. దాదాపు జిల్లాలో 60 వేల రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామాల్లో గల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, గ్రామాలలో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నీ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలు పట్టణాలు అన్ని పరిశుభ్రంగా మార్చామని వివరించారు. అతి త్వరలోనే వైద్య కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అధికారులంతా జవాబుదారీతనంతో పని చేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామ సభలో భాగంగా, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన గ్రామస్తుల వివరాలు చదివి వినిపించారు. ప్రజల కొరకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను గురించి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు. ఈ గ్రామసభలో డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వనిత, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సలహాలతో ఆటిజం వ్యాధిని నియంత్రించవచ్చు

## ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవశీలో ప్రముఖ వైద్యులు

నిజామాబాద్ ఏప్రిల్ 02:( విజన్ ఆంధ్ర)సకాలంలో వైద్యుల సలహా మేరకు ఆటిజం వ్యాధిని నియంత్రించవచ్చని ప్రముఖ వైద్య నిపుణులు సూచించారు. ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవశీ ను పురస్కరించుకొని స్నేహ సొసైటీలో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతీ నగర్ లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, ఇందూర్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ పీడియాట్రిక్ అసోసియేషన్ నిజామాబాద్ వైద్యులు ,డాక్టర్ సత్యకుమార్ స్వామి, డాక్టర్ శ్రీకాంత్ ,డాక్టర్ దీపక్ రాథోడ్ లు పీడియాట్రిషియన్స్ ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ, డాక్టర్ రాజేందర్ సూరినీడు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటిజం వ్యాధిని 1980 సంవత్సరంలో గుర్తించడం జరిగిందని తెలిపారు. అనంతరం 2022లో 50 మంది ఆటిజం బారిన పడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. ఆటిజం అనేది మానసిక వ్యాధి కాదని తెలిపారు.. ఈ ఆటిజం అనేది 15 నుండి 18 నెలల వ్యవధిలో గుర్తించినట్లయితే పిల్లల నడవడికను గుర్తించి వైద్యుల సలహాలు సూచనల మేరకు పిల్లలతో కలిసిపోవడం ద్వారా ఈ ఆటిజం ను అధిగమించవచ్చన్నారు.. ఆటిజంను గుర్తించడానికి పలు లక్షణాలను తెలియపరిచారు. ఈ ఆటిజంకు సంబంధించి ధ్రువీకరణ పత్రాన్ని హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రిలో మాత్రమే ప్రస్తుతం ఇవ్వడం జరుగుతుందన్నారు.నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.అనంతరం ప్రతి 50 మంది చిన్నారుల్లో ఒకరు ఈ ఆటిజం



బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ ఆటిజం సంబంధించి పూర్తిస్థాయిలో జీవితాంతం ఉండదని సరైన సమయంలో సరైన విధంగా వైద్యుల సలహాలు సూచనల మేరకు నడుచుకున్నప్పుడు పిల్లలతో సఖ్యతగా ప్రేమగా వారు చేసే తప్పిదాన్ని వారికి స్పష్టంగా ప్రేమతో తెలియజేయడంతో వారిలో మార్పు తీసుకురావడం సులభతరమవుతుందన్నారు.అయితే ఈ ఆటిజం అనేది జన్యుపరంగా గాని మనం చుట్టూ నివాసం ఉండే పరిసరాలను బట్టి కూడా రావచ్చన్నారు.. ముందుగా ఈ ఆటిజం బారిన పడిన పిల్లల లక్షణాలు ఒకరితో ఒకరు కలిసి ఉండకపోవడం ఒంటరిగా ఉండడం అలాగే మౌనంగా ఉండడం ఇలాంటి లక్షణాలు ఉంటాయన్నారు. అయితే ఈ ఆటిజం తల్లి యొక్క మానసిక ఆరోగ్యం మరియు తీసుకునే ఆహారం మరియు తల్లి శారీరక ఆరోగ్యము చెడు అలవాట్లు పొగ త్రాగడం ఆల్కహాల్ తీసుకోవడం మరియు షుగర్ వ్యాధి గ్రస్తుల సంక్రమించే ఆస్కారము ఉంటుందన్నారు.. అలాగే ప్రకృతి సంబంధించి ఫోను మరియు తనలో తాము మాట్లాడుకోవడం ఆడిన ఆటలు పదేపదే ఆడడం ఇతర పిల్లలతో కలవకపోవడం తనలోకంలో తానే ఉండిపోవడం, మానసిక ఎదుగుదల లేకపోవడం, ఎదిరించి మాట్లాడడం కొత్త మనుషులతో కాంటాక్ట్ లో ఉండకపోవడం ఇలా రకరకాల లక్షణాలు ఉంటాయి.. ఈ లక్షణాలు తల్లిదండ్రులు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం ద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు.. అలాగే హైపర్ టెన్షన్ ఉన్న పిల్లల్లో ఎక్కువగా షుగర్ కు సంబంధించి చాక్లెట్లు తినిపించడం వల్ల హైపర్ యాక్టివ్ అనేది పెరిగే ఆస్కారం ఉంటుందన్నారు.. వీలైనంతవరకు హైపర్ ఆక్టివ్ ఉన్న పిల్లలు చక్కెర ఎక్కువగా ఉన్న తినుబండారాలను పెట్టకూడదని సూచించారు.. ఆటిజం మరియు మానసిక దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక పద్ధతిలో నేర్పించడం జరుగుతుందని స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి సిద్ధయ్య తెలిపారు.. విద్యార్థిని విద్యార్థులకు వారి ఆరోగ్య స్థితిగతులు మరియు వారి ఆరోగ్య స్థితిగతులను వారు అనుకరించే పద్ధతిని గమనిస్తూ వారికి ఏ విధంగా చెబితే వారిలో మార్పు తీసుకురావచ్చు అనేది గుర్తించి విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.. అలాగే వారికి ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండేందుకు అందరూ ఒకే చోట ఉంచడం మరియు వారిలో మరింత ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందించే దిశగా చదువుతోపాటు విద్య మరియు యోగా ఆటలు ఆడించడం పాటలు నృత్యాలు లాంటివి చేయించడం జరుగుతుందన్నారు... ఇలా వారికి చేయించడం ద్వారా వారిలో చదువుతోపాటు వారిలో దాగివున్న కలలు బయటకు తీసుకురావడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్ధయ్య, కార్యవర్గ సభ్యులు రమణ రెడ్డి, దాతలు ముప్పాళ్ళ సత్యనారాయణ కమలాపూర్ , మేడం రామ్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి స్నేహ సొసైటీ సిబ్బంది మానసిక దివ్యాంగులు, అంద విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు అందజేస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని గంజిపేట రహదారిలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ పథకంలో భాగంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యం కోటాను ఇదే నెలలో ఒకేసారి అందచేయడం జరుగుతుందన్నారు. దుకాణం పరిధిలోని తెల్లరేషన్ కార్డులు, అంత్యోదయ కార్డుల వివరాలను కలెక్టర్ సంబంధిత రేషన్ డీలర్ ను అడిగారు. అలాగే పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు బయోమెట్రిక్ వేలిముద్ర ద్వారా రేషన్ బియ్యం పంపిణీ పరిశీలించారు.

# పల్లె ప్రగతిలో అందరూ భాగస్వాములు కావాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు

### అట్టహాసంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు


నిజామాబాద్, ఏప్రిల్ 02 :( విజన్ ఆంధ్ర ) పల్లెలు, పట్టణాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మోస్రా మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయంతో గ్రామసభకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. తమ సమస్యలను ప్రజలు రాతపూర్వకంగా తెలియజేసేందుకు వీలుగా గ్రామ సభ వేదిక వద్ద ఫిర్యాదుల బాక్సును అందుబాటులో ఉంచారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో ఒక్కో పథకం వారీగా పేరుపేరున ప్రకటించారు. పంట రుణాల మాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి, చేయూత పథకం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం



పంపిణీ, సన్న ధాన్యంకు బోనస్ చెల్లింపు తదితర వాటి ద్వారా గ్రామంలో లబ్ది పొందిన వారి వివరాలు చదివి వినిపించారు. పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల తమకు చేకూరిన ప్రయోజనాల గురించి గ్రామసభలో తమ అనుభవాలను తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులకు సంబంధించి అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్ర ప్రణాళిక రూపొందించడానికి, గ్రామ సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వం రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500/–కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తేవాలని సూచించారు. అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని భరోసా కల్పించారు. ముఖ్యంగా తొలివిడత ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరాయని, త్వరలోనే ప్రభుత్వం రెండవ విడత కింద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని అన్నారు. గుడిసెలు లేని తెలంగాణగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా గుడిసెలలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరీలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, అంగన్వాడీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనుందని వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు. మహిళలు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని, తగిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని హితవు పలికారు. వేసవిలో సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ముందస్తుగానే తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించారు. గ్రామ సభలో మోస్రా సర్పంచ్ శ్రీకాంత్, మండల ప్రత్యేక అధికారి రతన్, ఎం.పీ.డీ.ఓ శ్రీనివాస్, ఎం.పీ.ఓ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి శ్రవణ్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర)జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్(ఫేస్ రికగ్నైజ్ సిస్టం) హాజరు విధానం సక్రమంగా నిర్వహించకపోవడం వలన 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ హాజరు నమోదుపై సమగ్రంగా పరిశీలించగా, పలుచోట్ల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఎఫ్.ఆర్.ఎస్ యాప్‌లో హాజరు సక్రమంగా నమోదు చేయకపోవడం గమనించారు. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ జిల్లా పరిధిలోని 61 పాఠశాలలకు చెందిన 76 మంది బోధన, బోధనేతర సిబ్బందిపై చర్యలు తీసుకుంటూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. సంబంధిత సిబ్బంది తమ సంజాయిషీని మూడు రోజుల లోపు సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలను కచ్చితంగా పాటించడంతో పాటు, ప్రతి రోజూ ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరును తప్పనిసరిగా సమయానికి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

## గద్వాల కేంద్రంగా రెండు రహదారులు

### కేంద్ర మంత్రి గడ్కరిని కోరిన ఎంపి డికె అరుణ



గద్వాల ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర)గద్వాల కేంద్రంగా రెండు పెద్ద రహదారులను ఇవ్వాలని పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి తో ఎంపీ డికె అరుణ భేటీ అయ్యారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంత అభివృద్ధికి కీలకమైన రెండు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల మంజూరును కోరారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూఎర్రవల్లి "గద్వాల్ "రాయచూర్ రహదారి (67 కి.మీ),కొత్తకోట "గద్వాల్ "మంత్రాలయం రహదారి (90 కి.మీ)ఈ రోడ్లు తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతాయి.పర్యాటకం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తాయని అన్నారు.బీచుపల్లి, మంత్రాలయం వంటి పుణ్యక్షేత్రాలకు సులభ ప్రయాణం సాగుతున్నదని,15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మద్దతు తెలిపారు.ఇరిగేషన్ పరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతలో ఈ రెండు గ్రీన్ ఫీల్డ్ రహదారులు ఎంతో అవసరమని డికె అరుణ కేంద్ర మంత్రికి తెలియజేస్తూ వెంటనే వాటికి ఆమోదం ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేశారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 2 (విజన్ ఆంధ్ర)గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులే కాక ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం గద్వాల మండలం చేనుగోనుపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలతో పాటు కొత్తగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ కు రూ 500 సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాని అర్హులైన వారికి కూడా ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని తెలియజేశారు. ఇటీవలే రైతు భరోసా పంటల పెట్టుబడి సాయాన్ని ఎకరా లోపు పొలం ఉన్న రైతులకు ఇవ్వడం జరిగిందని, మిగతా రైతులకు కూడా దశలవారీగా రైతు భరోసా డబ్బులు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఉండే బాల్యవివాహాలు, ఇతర సామాజిక సమస్యలపై ప్రతి ఒక్క పౌరులు స్పందించి వాటి నిర్మూలనకు ప్రభుత్వ యంత్రాంగానికి




సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర గీతంతో గ్రామ సభను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పద్మమ్మ స్వాగత ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. గ్రామంలో వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందుతున్న లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు. అలాగే పలువురు లబ్ధిదారులు సంక్షేమ పథకాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్, మండల ప్రత్యేక అధికారి నూకరాజు, డిఎల్ పిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, ఇన్చార్జి ఎంపీడీవో చంద్రకళ, హౌసింగ్ డిఇ కాశీనాథ్, ఉప సర్పంచ్ రాముడు, పంచాయతీ కార్యదర్శి రామ నర్సింహులు, వివిధ శాఖల ఇతర అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ధైర్య సాహసాలకు ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర)ఆత్మ గౌరవానికి, ధైర్య సాహసాలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలుస్తారని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు.గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని పురస్కరించుకొని ఐడిఓసి వద్ద జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ తో పాటు ఇతర అధికారులు, గౌడ సంఘం నేతలు పూలమాలలు వేసి, పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గోల్కొండ కుతుబ్షాహీ పాలకుల ఏలుబడిలో ప్రజలకు రకరకాల పన్నులు విధించడంతో ఇబ్బంది పడేవారని, వీరి ఇతర ఆగడాలను ఎదిరించడానికి పాపన్న గౌడ్ విప్లవకారుడిగా మారారన్నారు. యుద్ధ విద్యలు నేర్చుకొని ప్రత్యేకంగా సైన్యాన్ని సమకూర్చుకొని పలు కోటలను తన వశం చేసుకున్నారన్నారు. సామాన్య వ్యక్తిగా జీవితాన్ని ఆరంభించి రాజ్యాలను స్థాపించి పరిపాలన సాగించడం మనకెంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు, గౌడ సంఘం నేతలు అచ్చన్న గౌడ్, రామన్ గౌడ్, హరిప్రసాద్ గౌడ్, నందకిషోర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి


### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 2 (విజన్ ఆంధ్ర)భూభారతి, ఇతర దరఖాస్తులను పెండింగ్ లో ఉంచవద్దని, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంతో పాటు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణికి కూడా వివిధ భూ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతిపత్రాలు ఇస్తున్నారని, మండల స్థాయిలోనే రెవెన్యూ అధికారులు వివిధ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఇనాం కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు హియరింగ్ చేస్తూ ఓఆర్ సి ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ గద్వాల తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. సెన్సస్ కార్యకలాపాలు, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ వేగవంతం కావాలన్నారు. అలాగే ఆయా కార్యాలయాల్లోని పలు విభాగాలను సందర్శించి పాత ఫైల్స్ ను క్లియరెన్స్ చేయాలని 99 రోజుల కార్యక్రమంలో ఆదేశించినప్పటికీ అలాగే ఉంచడం సరికాదన్నారు. పాత ఫర్నిచర్ ను



తొలగించి కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా గురువారం బాధ్యతలు చేపట్టిన కృష్ణ తో పాటు ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉప తహసిల్దారు శివకుమార్, ఇతర అధికారులు, తదితరులున్నారు.

## దోమకొండ ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 2 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి వసతులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉన్నందున ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి ముగ్గురు డాక్టర్లను త్వరలో ఆస్పత్రి నియమిస్తామని తెలిపారు.

## అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న: పిట్టల శ్రీనివాస్

మల్కాజిగిరి, ఏప్రిల్ 2,(విజన్ ఆంధ్ర): అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని కాంగ్రెస్ సీనియర్‌నాయకులు పిట్టల శ్రీనివాస్ అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగాగురువారం వినాయక్ నగర్ లోని శ్రీ లక్ష్మీ గణపతి సహిత భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ...ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు అన్నారు. హనుమాన్ జయంతి వంటి కార్యక్రమాలుప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికత పెంపొందిస్తాయన్నారు. భక్తాంజ నేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు

## మల్లపురాజుపల్లి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నాంపల్లి:ఏప్రిల్ 2 హనుమాన్ జయంతి సందర్భంగా నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో హిందూవాహిని ఆధ్వర్యం లో భక్తి,శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.ఆంజనేయ స్వామి మూల విరాట్ కి పంచామృతాభిషేకం చేశారు, అనంతరం ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు పంపిణి చేశారు. అనంతరం డీజే హనుమాన్, శ్రీరాముని భక్తి పాటలతో మల్లపురాజుపల్లి పుర విధులలో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైన గ్రామసభలు

## – జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా రామరెడ్డి మండలం రంగం పేట గ్రామం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా గురువారం నుండి ప్రారంభమైన గ్రామసభ కార్యక్రమం లో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జయజయ హే తెలంగాణ రాష్ట్ర గీతం తో గ్రామ సభ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని సర్పంచ్ వినిపించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న పథకాల వివరాలు , లబ్ధిదారుల సంఖ్యను ప్రకటించారురైతు భరోసా పథకం కింద 342 మంది రైతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 11 మంది లబ్ధిదారులు గృహ జ్యోతి పథకం కింద 167 మందిసన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ కింద లబ్ధిదారులు లేరు చేయూత పథకం కింద 194 మందికళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకం కింద 7 మంది,రేషన్ కార్డుల కింద 22 మందిఅలాగే, ప్రభుత్వ పథకాలకు అర్హులైన, ఇప్పటికే లబ్ధి పొందుతున్న వారి పేర్లను సభలో చదివి వినిపించారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ గ్రామసభ వేదికగా నిలిచింది. ఈ



సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్న లబ్ధిదారులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ గ్రామ సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై చర్చలు జరపడం, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం, గ్రామ అభివృద్ధి అవసరాలను గుర్తించడం, గ్రామ సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను నిర్ణయించడం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500/-కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్ వంటి ప్రధాన సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించబడుతుందనిఅదేవిధంగా, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, వడ్ల కొనుగోలు బోనస్, పెన్షన్లు వంటి కొత్త పథకాల పై కూడా వివరాలు అందించబడతాయని గ్రామ సభలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు ,పథకాల లబ్ధిదారులు అందరూ భాగస్వాములు కావాలని, గ్రామ సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యత కేటాయించి, సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేసి పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామ ప్రజలందరూ ఈ గ్రామ సభలో తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వ పథకాల పై పూర్తి సమాచారం తెలుసుకొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ సాలేహ సుల్తానా, జిల్లా అధికారులు, మండలాధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నగరంలో ఆటిజం చిన్నారుల కోసం దేశంలోనే తొలి కమ్యూనికేషన్ బోర్డు



హైదరాబాద్, ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర) : ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్(ఏ.ఎస్.డి) ఉన్న చిన్నారుల కోసం హైదరాబాద్ కేబీఆర్ పార్కులో కమ్యూనికేషన్ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఒక బహిరంగ ప్రదేశంలో సమ్మిళిత సమాచార మార్పిడికి శ్రీకారం చుట్టారు. జీహెచ్ఎంసీ, అవాజ్, మర్షమ్ రిజోనేటింగ్ రెసిలెన్స్ ఎన్జీఓ, సీడీసీ టాక్ అండ్ లెర్న్, కోరు కిడ్జ్ సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టిన ఈ చొరవ న్యూరో డైవర్జెంట్ పిల్లలకు క్రీడా స్థలాలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా వారిని శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏప్రిల్ 2న ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా తేదీన ఒలింపిక్ పతక విజేత సైనా నెహ్వాల్, జయేష్ రంజన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఈ కమ్యూనికేషన్ బోర్డును అధికారికంగా ప్రారంభించారు. అవాజ్ డాట్ కామ్ అనే అగ్మెంటేటివ్, ఆల్టర్నేటివ్ కమ్యూనికేషన్(ఏఏసీ) ప్లాట్‌ఫారమ్ నుండి సేకరించిన అత్యంత ముఖ్యమైన విజువల్ గుర్తులతో ఈ కమ్యూనికేషన్ బోర్డును రూపొందించారు. మాటల ద్వారా సంభాషించడంలో ఇబ్బంది పడే పిల్లలు ఆరుబయట ఆడుకునే సమయంలో తమ అవసరాలను, ఇష్టాలను, భావోద్వేగాలను వ్యక్తపరచడానికి ఈ చిహ్నాలు ఎంతగానో దోహదపడతాయి. డాక్టర్ ప్రతిమ గిరి, మర్షమ్ సంస్థకు చెందిన డాక్టర్ నబాత్ లఖానీ, ప్రేరణ కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



కామారెడ్డి బ్యూరో మార్చ్ 2 (విజన్ఆంధ్ర) బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ధైర్యసాహసాలు, సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం" అని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన జీవితం, సేవలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని పాపన్న సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ , గౌడ కుల సంఘ నాయకులు రాజా గౌడ్, వెంకట్ గౌడ్, స్వామి, శాంతయ్య, అశ్వక్, నరేష్, జీవన్, స్వప్న, సునీత, బీసీ సంఘం నాయకులు నాగరాజు, ఇతర గౌడ సంఘ నాయకులు, జిల్లా అధికారులు , పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నకిరేకల్ మున్సిపాలిటీ లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమము



నకిరేకల్ ఏప్రిల్ 2(విజన్ ఆంధ్ర ):నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నకిరేకల్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని, 1000 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ప్రతి అర్హులైన పేద కుటుంబానికి అందజేస్తామని వెల్లడించారు. కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని, రూ.15 కోట్ల నిధులతో సీసీ రోడ్లు మరియు డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత,మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల – మాధవ్ రెడ్డి,మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు

# దోమకొండలో మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయి – గ్రామ సభలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్


కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 2(విజన్ఆంధ్ర)దోమకొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గురించి షబ్బీర్ అలీ వివరంగా ప్రజలకు తెలియజేశారు. ఈ ప్రణాళిక ద్వారా గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఆరోగ్య సేవల మెరుగుదల, రహదారుల నిర్మాణం వంటి పలు రంగాల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మండల అభివృద్ధిలో భాగంగా రూ.75 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే దోమకొండలో మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామసభలో భాగంగా గ్రామస్తులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేయగా, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, 99 రోజుల ప్రణాళిక ద్వారా ప్రతి గ్రామంలో అభివృద్ధి



ఫలితాలు కనిపిస్తాయని అన్నారు. దోమకొండ మండలాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ప్రజా సంక్షేమం కోసం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా మనం ప్రకటించిన "ఆరు గ్యారెంటీలను,చిత్తశుద్ధితో అమలు చేస్తూ, సామాన్యుడి ముఖంలో చిరునవ్వు చూడటమే ఈ ప్రభుత్వ ధ్యేయం. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాము. మరియు 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ ఆడబిడ్డల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నాము. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ, చీకటి గదుల్లో వెలుగులు నింపుతున్నాము.ఎసొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నాము. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇచ్చే బాధ్యత మన ప్రభుత్వానిది.ఎవృద్ధులకు, వితంతువులకు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు, పెన్షన్ అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాము. ఎరైతులకు పెట్టుబడి సాయంగా ఏటా ఎకరాకు 12,000 రైతులకు కూడా ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నాము.ఎసంక్షేమమే కాకుండా, మౌలిక సదుపాయాల కల్పనలో మనం రాజీ పడటం లేదు. రోడ్ల విస్తరణ, విద్యా సంస్థల బలోపేతం మరియు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాము. ముఖ్యంగా మన ప్రాంతంలో మెడికల్ కాలేజీల అభివృద్ధి మరియు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం. అవినీతి లేని పాలనను అందిస్తూ, ప్రతి కార్యకర్తను, ప్రతి పౌరుడిని భాగస్వాములను చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుమోహన్, గ్రామ సర్పంచ్ నరసయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,తిరుమల గౌడ్, పాత రాజు, అనంతరెడ్డి,నర్సింగరావు, సుతారి రమేష్,సితారాం మధు ఐరేణి సందీప్,పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, దేవరాజ గౌడ్,స్వామి, శ్రీనివాస్, శంకర్ రెడ్డి, శ్రీకాంత్ , పుల్ల బోయిన రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి

## ప్రజాపాలన గ్రామ సభ రోజే ఘటన ఉలిక్కిపడ్డ యంత్రంగం



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 2 (విజన్ఆంధ్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అపశృతి దొర్లింది. ప్రభుత్వానికి సవాల్ గా మారిన ఈ సంఘటనతో అధికారులు ఉలిక్కిపడ్డారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామంలో గురువారం గొల్ల రాములు అనే వ్యక్తి తనకు పెన్షన్ నిలిచిపోయిందని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామంలో ఒక పక్క గ్రామ సభ జరుగుతుండగా మరో వైపు తనకు పెన్షన్ నిలిపివేశారని గ్రామానికి చెందిన గొల్ల రాములు అనే వ్యక్తి చెట్టుపైకి ఎక్కి ఆత్మహత్యకు పాల్పడగా గ్రామ ప్రజలు పంచాయతీ వార్డు సభ్యులు సముదాయించి కిందకు దింపారు. మళ్ళీ పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడంతో రాములు కిందకు దిగి వచ్చారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. తనకు పెన్షన్ మధ్యలో నిలిపివేయగా పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికి ఫలితం లేకపోయిందని రాములు వాపోయారు.

# కరీంనగర్ జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినమైన చర్యలు

**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం**

**డిజెలపై నిషేధాజ్ఞలు పొడగింపు.**

**కరీంనగర్ సీపీ గౌస్ ఆలం.**


కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపథ్యంలో కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలనుఈ నెల 30 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ సిపి మాట్లాడుతూ.. మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188. హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ సిపి వెల్లడించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్దకాలుష్యం నుండి కాపాడేందుకు భారీ అసౌకర్యం తో



కూడిన డిజె ధ్వని వినియోగంపై నిషేదాజ్ఞలు విధించడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డిజె సౌండ్లను వినియోగిస్తున్న విషయం విదితమే. వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ ల వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. కమీషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు డిజెల వినియోగంపై యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని, పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. నిషేదాజ్ఞలు ఉల్లఘించే వారిపై ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసుచట్టం, ఫసలి నిబంధనలనుసరించి చర్యలు తీసుకుంటామని సిపి పేర్కొన్నారు. కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది సిపి స్పష్టం చేశారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు.

# శుభ సంపద దేవేలోపెర్స్ లో ఉద్యోగ అవకాశాలు

**జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్**



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 02 ( విజన్ ఆంధ్ర ) : శుభ సంపద దేవేలోపెర్స్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, ప్రభుత్వం ఐటిఐ క్యాంపస్ వికారాబాద్ నందు ఏప్రిల్ 04 శనివారం ఉదయం 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుభ సంపద దేవేలోపెర్స్ లో సుమారు 100+ పైగా ఉద్యోగాలు సేల్స్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ యువకులు మాత్రమే, ఫీల్డ్ తేలికేల్లెర్స్ పోస్టులు మహిళల కోసం హైదరాబాద్ లో ఉన్నాయని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ, డిప్లొమా, విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్ లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయిన వారికి నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చు నని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# మానవత్వం చాటుకున్న కలెక్టర్

**అస్వస్థకు గురైన విద్యార్థినికి అండగా రాహుల్ శర్మ**

భూపాలపల్లి జిల్లా (గణపురం) 02 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)పదో తరగతి పరీక్ష వేల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. పరీక్ష రాస్తు అస్వస్థకు గురైన ఓ విద్యార్థిని స్వయంగా తన ప్రభుత్వ వాహనంలో ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్యశ్రీ అందేలా చూశారు. గణపురం మండలం చెల్పూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. అదే సమయంలో గాంధీనగర్ లోని మహాత్మ జ్యోతి పూలే గురుకుల పాఠశాలను



చెందిన కీర్తన అనే విద్యార్థి తీవ్ర శ్వాస కోసం సమస్యతో ఇబ్బంది పడుతూ నిరసించిపోయింది విషయం గమనించిన కలెక్టర్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తన వ్యక్తిగత సిబ్బందిని అప్రమత్తం చేశారు. తన అధికార వాహనంలో ఆ విద్యార్థిని
స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఆదేశించారు. పరీక్ష కేంద్ర పరిశీలన ముగించుకున్న అనంతరం కలెక్టర్ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. కలెక్టర్ స్వయంగా వచ్చి విద్యార్థికి ధైర్యం చెప్పడంతో ఆ విద్యార్థి కోలుకుంది.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేరుద్దాం

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 2 ( విజన్ ఆంధ్ర ) : మహా వీరుడు, ప్రజల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి. గురువారము కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ సర్వాయి పాపన్న గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని,సర్దార్ సర్వాయి పాపన్న సామాన్య ప్రజల హక్కుల కోసం, అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప నాయకుడని, ఆయన జీవితం ధైర్యం, త్యాగం, సమానత్వం అనే విలువలకు ప్రతీకగా నిలిచిందని, సమాజంలో అణగారిన వర్గాల కోసం పోరాడి, వారి గౌరవాన్ని కాపాడిన యోధుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాలని మనందరం సంకల్పించాలన్నారు. యువత ఆయన జీవితం స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ రాజేశ్వరి, డి ఆర్ ఓ మంగీ లాల్ , బి సి వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో 99 రోజుల స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర) కాజీపేట సోమిడి 62వ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో 99 రోజుల స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్‌లి సోమిడి కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జక్కుల రవీందర్ యాదవ్ (62వ డివిజన్ కార్పొరేటర్) ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ సభ తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది..అనంతరం డివిజన్ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై జక్కుల రవీందర్ యాదవ్ ప్రత్యక్షంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తులు స్వీకరించిన పథకాలు: ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలం లేనివారికి సహాయం 200 యూనిట్స్ ఉచిత కరెంట్, పెన్షన్ పథకాలురేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలుఈ కార్యక్రమంలో 62వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వార్డు సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తాం




సూర్యాపేట ఏప్రిల్ 02:(విజన్ ఆంధ్ర)వార్డు లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని 9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డు కమ్యూనిటీ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నివాసాలు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మీరు ఎలా పని చేశారో అనేది మాకు అవసరం లేదని ఇది ప్రజా ప్రభుత్వం ఈ ప్రజా పాలనలో అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరిస్తూ వాటిని పరిష్కరించే దిశగా వెళ్లాలని సూచించారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, ఈదుల జానయ్య, సైదా నాయక్, నల్గొండ మణెమ్మ,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభ విజయవంతం

(కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 2 విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్ పేటలో సర్పంచ్ అరుట్ల కవిత అనిల్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గురువారం నిర్వహించిన గ్రామ సభకు అధ్యక్షతన వహించిన సర్పంచ్ అరుట్ల కవిత అనిల్ గ్రామసభ ప్రశాంతంగా విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా దోమకొండ ఎం పి ఓ రవికుమార్, గ్రామ కార్యదర్శి పద్మ,ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ వివిధ మహిళా డ్వాక్రా సంఘాల అధ్యక్షురాలు, గ్రామ ఏఈఓ మన్యుష, గ్రామ ఏ ఎన్ ఎం డబేరో, గ్రామ లైన్మెన్ సిద్ధగిరి , ఫారెస్ట్ అధికారి పద్మ , గ్రామ రేషన్ డీలర్లు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కేంద్ర టీచర్లు, స్థానిక ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్, జెడ్పి హెచ్ ఎస్ ప్రైమరీ స్కూల్, హై స్కూల్ హెడ్మాస్టర్లు, రెవెన్యూ డిపార్ట్మెంట్ జిపిఓ బాబు , గ్రామం ప్రజాప్రతినిధులు, గ్రామ యువత, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

# కూకట్ పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి

## వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్ మనుచౌదరి

మల్కాజిగిరి, ఏప్రిల్ 2,(విజన్ ఆంధ్ర): ఎంతో నమ్మకంగా వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. గురువారం ఆయన, డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరి తో కలిసి కూకట్ పల్లి లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్యులు అంకితభావంతో పేషంట్లకు సేవలు అందించాలని, అన్ని వేళలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రోజుకు ఎంత మంది పేషంట్లు వస్తారని, వారి వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి కావలసిన మరమ్మత్తులు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్, డెలివరీ టీమ్స్ వంటి సమస్యలను



మెడికల్ ఆఫీసర్, కలెక్టర్ కు వివరించారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ అవసరమైన వాటికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. శానిటేషన్ వారితో సమన్వయం చేసుకుంటూ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మందుల గదిని పరిశీలించి ఎక్స్పైరీ డేట్ పరిశీలించి మందులు అందించాలని సిబ్బందికి సూచించారు.

# గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలి

## గ్రామ సభలో సర్పంచ్ నత్తి సంజీవ్




కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 2 (విజన్ఆంధ్ర)గ్రామ అభివృద్ధికి గ్రామంలోని ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం గొట్టుముక్కల సర్పంచ్ నత్తి సంజీవ్ గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో గ్రామస్తులను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రతి ఒక్కరికి వరంగా మారిందన్నారు. గొట్టుముక్కల గ్రామాన్ని మన వంతుగా సహాయ సహకారాలు అందించి జిల్లాలోని ఉత్తమ గ్రామంగా ఏర్పాటు చేసుకుందామన్నారు. అందుకుగాను ప్రతి గ్రామస్తులు విధిగా, తమవంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని ముందు వరసలు ఉంచేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామసభలో పలు సమస్యలపై తీర్మానాలు చేశారు, ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలను నోట్ ఫైల్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్నోళ్ల పద్మ లింగాగౌడ్, ప్రత్యేక అధికారి బిక్షపతి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, జిపిఓ ఆశయ, విద్యుత్ అధికారి ఎల్లం, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.- సంగమేశ్వర్ లో మండలంలోని సంగమేశ్వర్ లో సర్పంచ్ లోయపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని సర్పంచ్ ప్రజలకు సూచించారు. - అంచనూరులో మండలంలోని అంచనూరు గ్రామంలో సర్పంచ్ నరేష్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు భారీగా జనం హాజరయ్యారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నోట్ఫైల్ చేసి, పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉండాలి



సూర్యాపేట ఏప్రిల్ 02:(విజన్ ఆంధ్ర)ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని 7వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ ఈద ప్రవీణ్ అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 7వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన వార్డు సభలో వారు మాట్లాడుతూ అర్హులైన వారందరూ ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకొని ప్రజల నుంచి గ్రామ సభల్లో అర్జీలు స్వీకరించాలని వాటిని తప్పనిసరిగా పరిశీలించి అర్హులైన వారికి లబ్ది చేకూర్చే విధంగా చూడాలని అధికారులకు స్పష్టంగా తెలియజేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు వీటిని అమలు చేయకపోవడంతో ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. వార్డు భవిష్యత్తు ప్రణాళిక గురించి వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సూచనలు సలహాలు తెలియజేశారు. వార్డు ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్య ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్ లు సుమలత, జ్యోతి కరుణ, వార్డు ఆఫీసర్ ఉష, వార్డు అధ్యక్షులు ధైద కృష్ణ,గౌస్, పిడమర్తి కళ్యాణ్, బొమ్మగాని వెంకన్న,విష్ణు స్వరూప్, మీసాల వెంకన్న, జన్నపాల రాహుల్, మౌనిక,అంగన్వాడీ టీచర్లు సుజాత,అనిత, విజయలక్ష్మి, కరెంట్ లైన్మెన్ వెంకన్న,ఆర్పీ రంజాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధైద రవి,శ్రీ రాములు,వీరమళ్ళ రవి చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి విస్తరణకు భూ మార్పిడిని వేగవంతం చేయండి

## రైల్వే చైర్మన్ కు ఎంపీ రఘురాం రెడ్డి విజ్ఞప్తి

ఖమ్మం బ్యూరో,ఏప్రిల్ 2 విజన్ ఆంధ్రా భద్రాద్రి కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట ప్రధాన రహదారి విస్తరణ ఎంతో కాలంగా పెండింగ్ లో ఉందని, ఇక్కడ వాహనదారులు, ప్రజలు నిత్యం ఇబ్బంది ఎదుర్కొంటున్న రీత్యా రహదారి విస్తరణకు కీలకమైన భూ మార్పిడి ప్రక్రియను వేగవంతం చేసి తక్షణం ఆమోదించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే చైర్మన్ సతీష్ కుమార్‌ను కోరారు. బుధవారం రాత్రి ఢిల్లీలో ఆయనను కలిసి పలు విషయాలు చర్చించారు. కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి రహదారి విస్తరణకు అవసరమని, దీని ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ఇది స్థానిక ప్రజల దీర్ఘకాల డిమాండ్ అని పేర్కొన్నారు. లిఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద.సమాన విలువ (జుమా) పద్ధతిలో ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 3,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చి, దానికి ప్రతిగా కొత్తగూడెం వద్ద రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన ప్రతిపాదన ఇంకా



పెండింగ్‌లో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇవ్వగా, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు సంయుక్త సర్వే పూర్తి చేసి అంగీకారం తెలిపినట్లు చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు 2025 నవంబర్ 14న బోర్డుకు ప్రతిపాదన పంపినప్పటికీ ఇంకా ఆమోదం లభించలేదని వెల్లడించారు. ప్రజలకు మేలు చేసే ఈ అంశంపై ఆలస్యం చేయకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి

సూర్యాపేట ఏప్రిల్ 02:(విజన్ ఆంధ్ర)రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నను సమాజంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్,సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశురాం గౌడ్ ఆదేశానుసారం,సర్వాయి పాపన్న 317వ వర్ధంతి




సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతికి సర్వాయి పాపన్న చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. నిరుపేద గీత పారిశ్రామిక కుటుంబంలో పుట్టి మొగల్ పాలనలో హింస భరించలేక ఎదురొడ్డి వారి అరాచక పాలనపై పోరాటం చేసిన గొప్ప మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. 13 మంది యువకులతో గెరిల్లా సైన్యాన్ని ప్రారంభించి అనధికాలంలోనే వేలాది మంది సైన్యాన్ని నిర్మించి 20 రాజ్యాలతో పాటు గోల్కొండకోటను సైతం స్వాధీనం చేసుకొని ఏడు నెలల పాటు రాజ్యాధికారం కొనసాగించిన పోరాట యోధుడని కొనియాడారు. ప్రమాదంలో చనిపోయిన, శాశ్వత వికలాంగులకు రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పిల్లలకు ఉచిత విద్యనందించాలని పేర్కొన్నారు. రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ కు ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు బడ్జెట్ లో కేటాయించి ప్రతి సొసైటీకి 5 ఎకరాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటు చేసి గౌడ్ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి పోలెంపల్లి వినయ్ గౌడు, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బైరు శ్రీనివాస్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి, నియోజకవర్గం అధ్యక్షుడు గుండగాని సుదర్శన్ గౌడ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అనంతుల నవ్యశ్రీ గౌడు, వల్లపుదసు సైదులు గౌడ్, సతీష్ గౌడ్, పల్స చందు గౌడ్, కొండ గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల పొట్ట కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

## టెండర్ విధానాన్ని రద్దు చేయాలి,చేనేత కార్మికులను ఆదుకోవాలి...

## మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఫోన్లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే గండ్ర.



భూపాలపల్లి జిల్లా (టేకుమట్ల) 02 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) టేకుమట్ల మండల కేంద్రంలో చేనేత కార్మికులను కలిసి వారి యొక్క సమస్యలను విని మొదట బాధపడ్డ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. టెండర్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే చేనేత కార్మికులు నేసిన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఫోన్ ద్వారా కోరిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర. చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తూ గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో చేనేత కార్మికులు నేసిన దుస్తులను , దుప్పట్లను టెస్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి, విద్య సంస్థకు పంపిణీ చేసేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను బేఖాతారు చేస్తూ టెస్కో కీ కాకుండా కేంద్రీకృత విధానం కింద టెండర్ల ద్వారా వచ్చిన ప్రవేట్ సంస్థలకు ఇస్తామని తెలియచేయడం ద్వారా ఎంతో మంది చేనేత కార్మికుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయని అన్నారు. కాబట్టి వెంటనే టెండర్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే చేనేత కార్మికులు నేసిన బట్టలను, దుప్పట్లను టెస్కో ద్వారా కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు. వారి వెంట మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ ఇందిర, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా టీవీ ప్యానెల్ ప్రారంభం, కలెక్టర్ చొరవతో కళాశాలలో ఆధునిక సదుపాయాలు

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 2 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కామారెడ్డి లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రామ్ కీ ఫౌండేషన్ పరివర్తన ప్రాజెక్టు కింద విద్యార్థుల డిజిటల్ శిక్షణను అభివృద్ధి చేయడానికి రెండు 75 సెంటీమీటర్ల టీవీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక శ్రద్ధ వహించి, కళాశాలకు ఈ సదుపాయాలను సమకూర్చారు. కామారెడ్డి జిల్లాలోని మొత్తం 20 జూనియర్ కళాశాలలకు 40 టీవీలను పంపిణీ చేశారు. ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య జిల్లాలోని 20 కళాశాలలకు అదనంగా 80 టీవీ ప్యానెల్‌లను అందజేశారు. ఈ టీవీ ప్యానెల్‌లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం , డిప్యూటీ ఎమ్మార్వో , హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ నరేష్ గౌడ్ , కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.



## ఆర్టీసన్లకు ఏపిఎస్ ఇబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

### - టివిఏఇ జెఏసి ఆధ్వర్యంలో వంటావార్పు



సూర్యాపేట ఏప్రిల్ 02:(విజన్ ఆంధ్ర) : ఆర్టిసన్లకు ఏపిఎస్ ఇబి సర్వీస్ రూల్స్ ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని టివిఏఇ జేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో చైర్మన్ కొండ నకులుడు, సూర్యాపేట డివిజన్ చైర్మన్ గణేష్ బాబు, కన్వీనర్ సిహెచ్, తిరుపతయ్య అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద విద్యుత్ ఆర్టిసన్ అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు గురువారం వంట వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఆర్టిసన్ గా విధులు నిర్వహిస్తున్న కార్మికులను పూర్తిస్థాయిలో రెగ్యులర్ చేయాలని విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెగ్యులర్ కాకుండా మిగిలిన ఆర్టిసన్, మీటర్ రీడర్స్, బిల్ కలెక్టర్స్, పి సి ఏ, పి ఏఏ లను విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ ఒకే సంస్థ లో ఒకే రూల్ అమలు చేయాలని ప్రభుత్వానికి మరియు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ వంట వార్పు కార్యక్రమానికి 1104, 327, టి ఆర్ విఎస్ కె , సి ఐ టి యు, ఎస్సీ,ఎస్టీ, బి సి, ఓసి ఇంజనీర్స్ అసోసియేషన్, పవర్ డిప్లొమా అసోసియేషన్ లు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ హుజూర్ నగర్ చైర్మన్ ఉడుముల నరసింహా చారి, కన్వీనర్ పబ్బు మల్లయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం నాయకులు ఎన్, నాగమణి, సూర్యాపేట డివిజన్ నాయకులు జి, దీప్తి, సూర్యాపేట డివిజన్ కో కన్వీనర్ పి, శ్రీధర్ రెడ్డి, వివిధ భాగాలలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

### - జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 02 ( విజన్ ఆంధ్ర ) : ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేయడానికి ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని, జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అన్నారు.
గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 17 వ వార్డు మధు కాలనీ నందు జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. ప్రభుత్వం సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని కోరారు. కొత్తగా ఇల్లు కట్టుకునే వారు మున్సిపాలిటీకి సమర్పించిన ప్లాన్ ప్రకారమే ఇల్లు కట్టుకునే విదంగా టౌన్ ప్లానింగ్ అదికారులు పర్యవేక్షణ చేయాలని, వార్డు ఆఫీసర్లు నిరంతరం వార్డులలో పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య మాట్లాడుతూ వికారాబాద్ పట్టణ అభివృద్ధి కి కట్టుబడి వున్నామని,సిఎం రేవంత్ రెడ్డి ని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరతామన్నారు. ప్రభుత్వ అదికారులు మరింత బాద్యతతో పనిచేసి ప్రజా ప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని రావాలని , ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయడానికి ప్రజా పాలన -పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మంగీ లాల్ , మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి , కౌన్సిలర్ లు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీబి రహిత మండలంగా గుర్తింపు పొందాలి



శాలిగౌరారం, ఏప్రిల్ 2, (విజన్ ఆంధ్ర): టీబి రహిత మండలంగా గుర్తింపు పొందాలని శాలిగౌరారం గ్రామ సర్పంచ్ గుజిలాల్ శేఖర్ బాబు అన్నారు.టిబి రహిత గ్రామాలుగా తిర్మలారాయిని గూడెం , తుదిమిడి , ఉప్పలంచ గ్రామాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారు గుర్తించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుండి వచ్చిన అవార్డును సర్పంచ్ శేఖర్ బాబు చేతలమీదుగా డాక్టర్ సూర్య శిల్పకు అందచేశారు.ఈ కార్యక్రంలో డాక్టర్ శ్వేతా , పి హెచ్ ఎన్ రాములమ్మ , సూపర్ వైజర్ మరియ , దయామని ,టీబి సూపర్ వైజర్ రామకృష్ణ , టీబినోడల్ పర్సన్ మొలుగూరి భాస్కర్ , ఎం ఎల్ హెచ్ పి లు , హెల్త్ అసిస్టెంట్ , ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## హనుమకొండలో శాస్త్ర విజ్ఞాన అభివృద్ధికి ప్రత్యేక దృష్టి..



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 ( విజన్ ఆంధ్ర ): వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం హంటర్ రోడ్ జూ పార్క్ సమీపంలోని రీజనల్ సైన్స్ సెంటర్‌ను కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రం రెడ్డి ,జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ కలిసి సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా సమీక్షించారు. సైన్స్ సెంటర్ పనితీరు, శాస్త్ర సాంకేతిక పరికరాల వినియోగం, భవన సౌకర్యాలపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించారు. సెంటర్‌లో పనిచేయని పరికరాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, వాటిని తక్షణమే మరమ్మతు చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు చేరువ కావాలంటే సెంటర్‌ను ఆధునికీకరించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ప్రతిపాదించిన కొత్త పరికరాలు, సదుపాయాలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి తాను పూర్తిగా మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూదన్ రెడ్డి
### - ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చిన్న చింత కుంట మండలం లో గ్రామ సభలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా





మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 2 విజన్ ఆంధ్ర : పేదల కళ్లలో ఆనందం చూడాలని ఆకాంక్ష నెరవేర్చాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్మని దేవరకద్ర శాసన సభ్యులు ఎం మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా చిన్న చింత కుంట మండలం ఉంద్యాల గ్రామం లో గురువారం నిర్వహించిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చెందిన గ్రామసభకు దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి పాల్గొన్నారు., ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరం 3 నెలలు పూర్తి అయిందని , ,గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా అధోగతి పట్టించి అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జరిగిన విధ్వంసాన్ని చక్క పెడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ ముందుకు వెళు తున్నట్లు తెలిపారు .తొలుత రాష్ట్ర గీతాన్ని ఆలపించి,సి.ఎం.సందేశం చదివి వినిపించారు..తర్వాత వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులు ఏ విధంగా తమకు లబ్ది జరిగింది తమ కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి సభ లో వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో లిదేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూదన్ రెడ్డిలి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్.టి.సి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించి 10 వేల కోట్లు ప్రభుత్వం ఆర్.టి.సి కి చెల్లించిందని తెలిపారు. నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు,2500 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణం లో ఉన్నట్లు తెలిపారు గత రెండు నెలలుగా గృహ ప్రవేశాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఉంద్యాల గ్రామంలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం కట్టించ లేదని,గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం 33 ఇండ్లు మంజూరు చేసిందని,17 ఇండ్లు నిర్మాణం లో ఉన్నాయని,రెండు ముగ్గు పోసుకున్నారని అన్నారు ఏప్రిల్ లో రెండవ విడత ఇండ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఇండ్లు మంజూరు అయిన వారు నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. గ్రామంలో 1421 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,కార్డ్ దారులకు ఆరోగ్య శ్రీ,ఆహార భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు.దేశంలోనే రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని గత సంవత్సరం ఉగాది న ప్రారంభించా మని తెలిపారు.గ్రామంలో 270 క్వింటాళ్ల సన్న బియ్యం అంద చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి భద్రత ఇవ్వాలని లక్ష్యంతో జూన్ 2వ తేదీన ఇందిరమ్మ కుటుంబ బీమా జీవిత పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు భరోసానిస్తూ, ప్రతి కుటుంబానికి కే లక్షల జీవిత బీమా కలిపిస్తూ విప్లవాత్మక పథకానికి శ్రీకారం చుట్టామని అన్నారు 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్టు తెలిపారు 21 వేల కోట్లతో రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశాం, రుణమాఫీతో పాటు సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు పేద విద్యార్థులు పస్తులు ఉండొద్దన్న లక్ష్యంతో, విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా జూన్ రెండవ తేదీ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నాం అన్నారు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని తెలిపారు.విద్య,వైద్య రంగం కు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు.సి.సి.కుంట మండలం లో ఉన్న ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా త్వరలో నిర్మాణం చేయనున్నట్లు ,దయాలసిస్ సేవలు కూడా అందుబాటులో తేనున్నట్లు తెలిపారు ఉంద్యాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో ఉన్న దుస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి 33 లక్షల మంజూరు చేయించి నూతన పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించాం, అన్ని సబ్జెక్టులకు టీచర్లను అలట్ చేయించాం, వచ్చే విద్యా సంవత్సరం లో నూతన పాఠశాల భవనాన్ని ఘనంగా ప్రారంభించ నున్నట్లు ప్రకటించారు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలకు శ్రీకారం చుట్టింది, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, గ్రామ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారాలు కనుగొనడం, ప్రభుత్వ పథకాల అమలును సమీక్షించడం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అన్నారు ఇచ్చిన హామీలే కాకుండా మేనిఫెస్టోలో ఇవ్వని ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి, ఆశీర్వదించండి అని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు,మహిళల సంక్షేమం కు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు ఆర్.టి.సి.బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా ,రైతు రుణ మాఫీ,గృహ జ్యోతి,ఇందిర మహిళా శక్తి తదితర పథకాలు పేదలు,మహిళల కుటుంబాలకు జీవన ప్రమాణాలు మెరుగు పరచి, ఆసరా గా నిలుస్తున్నట్లు తెలిపారు. ఆయా పథకాల లబ్ది తో కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని,మహాలక్ష్మి ద్వారా ఆర్.టి.సి.ఉచిత బసు సౌకర్యం మహిళలకు ఎంతో ఉపయోగం అని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారు ఇంకా ప్రారంభించని వారు గ్రౌండింగ్ చేసుకోవాలని సూచించారు.పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పథకం,ఇందిరమ్మ కుటుంబ బీమా లాంటి కొత్త పథకాలు కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.సభ అనంతరం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు కార్య క్రమంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.ఓ రాంరెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,సర్పంచ్ ఆంజనేయులు,దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప,మండల,గ్రామ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వ పథకాల అమలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02,(విజన్ ఆంధ్ర) : ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం గురువారం రోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గ్రామ సభ/వార్డు సభల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుచరిత, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లతో కలిసి హాజరై 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారుల ద్వారా చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఫలాలు అందించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని 306 గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిగాయని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులు, మందమర్రి మున్సిపల్ పరిధిలోని 24 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందు కొరకు ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయల ఖర్చు చేసిందని తెలిపారు. ఈ నెలలో 3 నెలల రేషన్ బియ్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి రాష్ట్రమంతట మహిళలు ఉచితంగా ప్రయాణించేలా అవకాశం కల్పించడం జరిగిందని, తద్వారా ఇప్పటి వరకు 10 వేలకోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు వడ్డీలేని రుణాలు కల్పించి వివిధ వ్యాపార రంగాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, రుణం పొందిన సంఘాల సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించి మళ్లీ రుణం పొందవచ్చని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని, విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారుచేసే అవకాశం కల్పించడం జరిగింది తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ కల్పించి రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కుటుంబ పెద్దగా గుర్తించి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది నూతన లబ్ధిదారులకు పింఛన్లు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలోని దాదాపు 6 వేల నుండి 7 వేలమంది లబ్ధిదారులకు పింఛన్లు అందుతాయని, దివ్యాంగుల పింఛన్ల మంజూరులో దివ్యాంగత్వ పరీక్షల ధ్రువపత్రం ఆధారంగా అర్హులైన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందని, దాదాపు 3 వేల ఇండ్లు స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని, 300 ఇండ్లు పూర్తి చేయబడి బిల్లులు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహార పథకం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల దివ్యాంగులకు మోటారు సైకిళ్ళు అందించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. భూసారాన్నిబట్టి పంట మార్పిడి విధానాన్ని అమలుచేసి ఆర్థికంగా లబ్ధి పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ పామ్, కూరగాయలు, ఉద్యానవన పంటల సాగుపై వివరించడం జరుగుతుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనుల నిర్వహణ, పారిశుద్ధ్య అమలు, త్రాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా సీజనల్, అంటు వ్యాధులను నియంత్రించి ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంపొందించవచ్చని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా చెన్నూర్ ప్రాంతంలో బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కుటుంబ భీమా అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలు, అభిప్రాయాలను వెల్లడించారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూదాన్, ప్రభుత్వ భూముల దురాక్రమణదారుల ఐదు వాహనాలు సీజ్...

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 2 విజన్ ఆంధ్రా : భూదాన్, ప్రభుత్వ భూముల దురాక్రమణకు పాల్పడి పేద ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి కూడగట్టుకున్న సుమారు 45 లక్షల విలువ చేసే స్థిర చర ఆస్తుల అటాచ్మెంట్ కోసం చట్టపరమైన చర్యలు చేపట్టినట్టు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఇప్పటికే నిందితుల నుండి10 లక్షల 40 వేల విలువ చేసే ఐదు వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు, ఆక్రమణలకు పాల్పడిన నిందుతులపై ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్, ఇతర పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఆయా కేసులలో విచారణలో బాగంగా ఖానాపురం హవేలి పోలీసులు పోలీస్ కస్టడీకి తీసుకున్న నిందుతులు బల్లి శ్రీనివాస్ ఏ శ్రీను, పోలెబోయిన ముత్తయ్య, కొప్పెర వెంకన్న, తాళ్లూరి కృష్ణ, కుంజా కృష్ణయ్య ఏ కృష్ణ, కల్తీ రామ చంద్రయ్య, బాణాల లక్ష్మణాచారి ని విచారణలో వెల్లడించిన వివరాలు ప్రకారంగా సుమారు 1549 మంది పేద ప్రజల (బాధితుల) నుండి వసూలు చేసిన రూ 2,88,38100/- డబ్బుల నుండి కొంత వరకు కోర్టుకు ఖర్చులకు, ర్యాలీలు, సర్వేలు, భూదాన్ వినోబా నవోదయ కాలనీలో తాత్కాలికంగా నిర్మించుకున్న ఇండ్లకు కరెంటు, నీరు, మిగతా సౌకర్యాల పేరుతో ఖర్చు చేశారని,మిగిలిన డబ్బును స్వప్రయజనాలకు, స్థిర ఆస్తుల సంపాదించుకోవడం కొరకు ఖర్చు పెట్టినట్లు నేరాన్ని అంగీకరించారని తెలిపారు. 1)తాళ్లూరి కృష్ణ, ఒక ట్రాక్టర్ ను నెం. ఇూా 20 TA 1363, కవిరాజ్ నగర్, రోడ్డు నెం.1 లో 64.54 గజాలవిస్తీర్ణంలో ఇంటిపై 19 లక్షల 90 వేల రూపాయలు ఖర్చు చేసి మొదటి, రెండవ అంతస్తు నిర్మాణం చేశారు. 2) బాణాల లక్ష్మణాచారి, హీరో డీలక్స్ మోటార్ సైకిల్ నెం. TS 05 ER 1100, కొనుగోలు చేశారు. 3) పోలెబోయిన ముత్తయ్య, టాటా మ్యాజిక్ వాహనము



నెం. TS28T2868, టాటా ఇంట్రా ట్రాలీ వాహనము నెం. TS04UE6290, 5) కొప్పెర వెంకన్న, స్ప్లెండర్ మోటార్‌సైకిల్ మోటార్ సైకిల్ నెం. TS29B8489, 10 లక్షల విలువగల ఇండ్ల స్థలం,తన కొడుకు చదువులకు ఖర్చు చేసినాడు. 6) చిప్పలపల్లి వీరయ్య, 4 లక్షల 48 వేల ఏడు వందల నాలభై నాలుగు రూపాయల నగదును, 10 లక్షల రూపాయలు ఎన్కూరు కు చెందిన పొన్నెబోయిన బేబీ వద్ద ఉంచినారు, ఎన్నికల సమయంలో వారి పార్టీ మీటింగులకు కొంత ఖర్చు చేసినారని, అలాగే హుస్నా బాద్ పార్టీ మీటింగ్ కు సుమారు రూ. 10 లక్షలు ఖర్చు చేసినారని, ఇతర ఖర్చులకు, స్వప్రయోజనాలకు వినియోగించినారని వారు అంగీకరించినారు. కస్టడీ అనంతరం నిందుతులను తిరిగి ఈ రోజు జూడిసియాల్ రిమాండు తరలించడం జరిగింది.

## మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02,(విజన్ ఆంధ్ర) : మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, బి. సి. సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తురుష్క సైనికులకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేశారని, రాజ్యాధికార సాధనపై ప్రజలలో చైతన్యం కలిగించారని, బానిస ప్రజల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. మహనీయుల చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చడం ద్వారా భావితరాలకు అందించవచ్చని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, బి సి సమాజ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఎన్. శ్రీనివాస్, బి. సి. సంఘాల ప్రతినిధి కె.లచ్చన్న, గౌడ సంఘం రాష్ట్ర ప్రతినిధి ముఖేష్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 2 విజన్ ఆంధ్ర : మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డా. బాబు జగ్జీవన్ రాం 119వ జయంతిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 09.00 గంటలకు, మహబూబునగర్ పట్టణములోని తెలంగాణ చౌరస్తాలోని డా. బాబు జగ్జీవన్ రాం కాంస్య విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవ సభ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో భాగంగా కళా జాత బృందం సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు,గ్రా చైర్పర్సన్, పార్లమెంటు సభ్యులు, జిల్లాకు చెందిన శాసన మండలి సభ్యులు, రాజకీయ నాయకులు, మేదావులు, అధికారులు అనధికారులు తదితరులు పాల్గొనవచ్చని తెలిపారు. స్వర్గీయ డా. బాబు జగ్జీవన్ రాం 119 వ జయంతి సందర్భంగా పైన తెలిపిన కార్యక్రమమునకు జిల్లా లోని అన్ని దళిత కుల సంఘ నాయకులు, అధికారులు,పట్టణ ప్రజలు, పుర ప్రముఖులు, మేదావులు మొదలగు వారందరూ హాజరై కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

# ప్రజల సమస్యలకు కు అధికారుల పరిష్కార సమాధానాలే గ్రామసభ

**- గ్రామ పంచాయతీ సర్పంచ్ సునీత మహేష్.**




జూలూరుపాడు ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) : జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ పంచాయతీ లో సర్పంచ్ సునీత మహేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి మండల సంబధిత అధికారులు పంచాయతీ స్థాయిలో అన్ని రకాల శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు. ప్రజల కు ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు వారధిగా సమాచారం అందించే వేదిక అని సర్పంచ్ సునీత మహేష్ అన్నారు. సంక్షేమ పథకాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఉప సర్పంచ్ బత్తుల అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఐదు పథకాల గురించి ప్రజలకు వివరణ ఇచ్చారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం కుటుంబ యజమాని ప్రమాద శాతం చనిపోతే తన కుటుంబం రోడ్డును పడకూడదని ముఖ్య ఉద్దేశంతో పథకాన్ని రూపొందించారని అలాగే చిన్నపిల్లల ఆరోగ్య దృష్ట్యా ఆలోచించి అల్పాహార పథకం తీసుకువచ్చారని ఆ పథకం ద్వారా పిల్లల ఆరోగ్యం పెంపొందించడమే కాక పౌషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించే విధంగా ఉంటుందని వివరించారు. సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కూరగాయల గింజల పంపిణీ రైతులకు అవగాహన కల్పించిన ఉద్యానవన అధికారులు హెచ్ ఈ ఓ వసంత వివరించిన తీరు రైతుల హర్షించదగ్గ విషయంగా భావిస్తున్నారు.

## మక్తల్ 6 వ వార్డు ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల



మక్తల్ ఏప్రిల్ 2 విజన్ ఆంధ్ర : జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు ఉప ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గత ఫిబ్రవరి 11 న రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించింది. అయితే మక్తల్ మున్సిపాలిటీలోని 16 వార్డుల ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి అన్ని ఏర్పాట్లు చేయగా పోలింగ్ కంటే ముందు మక్తల్ పట్టణంలోని 6 వ వార్డుకు నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడంతో ఫిబ్రవరి 11 న. మక్తల్ మున్సిపాల్టీలోని 15 వార్డులకు మాత్రమే పోలింగ్ జరిగింది. 6వ వార్డు పోలింగ్ బిజెపి అభ్యర్థి మృతితో రద్దు అయింది. తాజాగా మక్తల్ పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్ ఎన్నిక కు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ ఉప ఎన్నిక షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 2 నుంచి 6 వరకు బీజేపీ అభ్యర్థి నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని, 7న నామినేషన్ పరిశీలన, 8 న అప్పీలు కు అవకాశం ఉంటుందని, 9న నిర్ణయం ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 10 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉందని మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింద్రా రెడ్డి వెల్లడించారు. ఈ నెల 18 పోలింగ్, 20 న ఓట్ల లెక్కింపు అదే రోజు ఫలితం వెల్లడించడం జరుగుతుందనీ ఆయన తెలిపారు. ఏమైనా అనుకోని కారణాల తో 18న పోలింగ్ జరగక పోతే 19 న పోలింగ్, 20 న కౌంటింగ్ ఉంటుందని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. కాగా గురువారం నుంచి పోలింగ్ జరిగే వరకు (ఈ నెల 20 వరకు ) మక్తల్ పట్టణంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికారి ప్రకటించారు.


# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 2 విజన్ ఆంధ్ర : హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ఆంజనేయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ నగర్, మినీ ట్యాంక్ బండ్, మర్లు, మొనప్ప గుట్ట, మొండిగేరి, డబుల్ బెడ్రూం, వేపూర్ గ్రామాలలో హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. సకల పీడలను తొలగించే ఆ అభయాంజనేయుడు సమస్త భూ ప్రపంచానికి ఎదురైన విపత్తును పారద్రోలాలని, ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు రమేశ్ రెడ్డి, చిన్న, శేఖర్, సల్మాన్, రఘు, కుర్వ సత్యం, మాక్సూద్, మద్దూరి కృష్ణ, మైత్రి యాదయ్య, లీడర్ రఘు, ఎ మహేందర్, కో ఆర్డినేటర్ జీ. వెంకటయ్య, యాదయ్య, దాసరి వెంకటయ్య, రాములు, యాదవ రెడ్డి, రఘు, నర్సింహులు, రాఘవేందర్ రెడ్డి, గూడెం ఆంజనేయులు, మురళి, భక్తులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో గ్రామ సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

**- సర్పంచ్ సత్యనారాయణ యాదవ్**



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 2 (విజన్ ఆంధ్ర) పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి మంచినీటి పారిశుద్ధ్యం విద్యుత్ ఆరోగ్య0 అంగన్వాడి మరియు గ్రామంలో ఉన్నటువంటి సమస్యల పైన మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాల పైన గ్రామ సభలో ప్రజలకు వివరించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు ఆయా పార్టీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్‌లకు ఫుల్ స్టాప్

**- అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు: కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర) : జిల్లాలో భూసంబంధిత సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. భూభారతి కింద పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి భూ సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రతి సమస్యను ప్రాధాన్యంగా పరిష్కరించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను బీఎల్ఓల వారీగా, మండలాల వారీగా విభజించి సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి బీఎల్ఓకు లక్ష్యాలు నిర్దేశించి సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జనగణనకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసి, తహసీల్దారుల ఐడీ సృష్టిని వేగవంతం చేయాలని, పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని, ఇసుక రీచ్‌ల నిర్వహణపై చర్యలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో




అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక రీచ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, నమోదైన కేసుల వివరాలను సమర్పించాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ పురోగతి, పెండింగ్ కోర్టు కేసులపై సమగ్ర సమాచారం ఇవ్వాలని కోరారు. వచ్చే వారంలో జిల్లాలోని తహసీల్దారులతో భూభారతి, ప్రజావాణి, ఎస్ఐఆర్ మ్యాపింగ్, జనగణన, భూసేకరణ అంశాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ స్వర్ణలత, ఏడి మైన్స్ దినేష్, భూసేకరణ అధికారి యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజా పాలన గ్రామసభల ముఖ్య ఉద్దేశం

**- జడలచింత మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు పొంది అనంతారం గ్రామసభలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే.**

**- ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి.**

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**





జూలూరుపాడు ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు లో జడలు చింత గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అనంతరం అమ్మవారి ఆశీస్సులు తో జూలూరుపాడు మండల పైలట్ గ్రామ పంచాయతీ గా పేరు పొందిన అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అనంతారం సర్పంచ్ కొర్స రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పేద మధ్య తరగతి కుటుంబాలకు జరగకూడని సంఘటన జరిగి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబం రోడ్డును పడకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఒక ముఖ్య సంక్షేమ పథకాన్ని తీసుకొచ్చారు. ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని తీసుకొచ్చారు . అదేవిధంగా అంగన్వాడి పిల్లలకు సంబంధించి ఉదయం అల్పాహారం పథకం పథకం లాంటి వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వాటి వల్ల పిల్లలకు కలిగే ఆరోగ్య సంబంధిత లాభాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులను సూచించారు. మరి ముఖ్యంగా ఆహార ఆరోగ్య భద్రత పట్ల అప్రమత్తంగా ప్రభుత్వ అధికారులు ఉండాలని ఆదేశించారు. అనంతారం గ్రామంలో కిడ్నీ బాధితుల సంఖ్య పెరగడంతో గ్రామీణ వైద్యుల పట్ల పలు అనుమానాల దృష్టి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా వైద్యాధికారుల మాట్లాడి సంబంధిత వైద్యులను పంపి అవసరమైన పరీక్షలు ద్వారా నిర్ధారణ చేసి కిడ్నీ వ్యాధి నిర్మూలనకు అందరం కలిసి ప్రభుత్వ అధికారులు ఎవరి వంతు వారిగా సహకరించి కిడ్నీ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వారికి కిడ్నీ వ్యాధుల నుండి విముక్తి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ కొర్సా రమేష్ ,ప్రభుత్వ అధికారులు పలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## "వావిరాల సరస్వతమ్మకు" శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు



శాలిగౌరారం, ఏప్రిల్ 2, (విజన్ ఆంధ్ర):శాలిగౌరారం మండలం,వల్లాల గ్రామంలో పురోహితులు వేణునాధ శర్మ,రామలింగయ్య శర్మ మాతృమూర్తి "సరస్వతమ్మ"ఈ మధ్యనే కాలం చేసింది.గురువారం రోజు వారి దశదినకర్మలో శాలిగౌరారం బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కట్ట వెంకటరెడ్డి, వల్లాల సర్పంచ్ తిరుపతమ్మ-ఉపేందర్, అడ్లూరు మాజీ సర్పంచ్ బోడ నరసయ్య, అడ్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ అంజయ్య,దండెంపల్లి యాదయ్య, కొప్పు ఎల్లయ్య , గార్లపాటి పురుషోత్తం రెడ్డి, మాచర్ల వెంకటేష్ వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## శ్వేతార్కలో ఘనంగా జరిగిన హనుమద్ విజయోత్సవ పూజలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 ( విజన్ ఆంధ్ర ) స్వయంభు శ్రీ స్వయంభూ శ్రీ చైతన్య మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు హనుమత్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ యోగ ఆంజనేయ స్వామి వారికి విశేషంగా అభిషేకాలు మూలమంత్ర హవనాలు హనుమాన్ చాలీసా పారాయణం మరియు భక్తులకు మహా ఆశీర్వచనం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు శీనమ్మ భాగ్యలక్ష్మి ఉమా దేవి విజయలక్ష్మి విజయ కోటియోగాంజనేయ స్వామి దేవాలయం ఇంచార్జ్ అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు బ్రహ్మశ్రీ అయినవోలుసాయి కృష్ణ శర్మ మంత్రోచ్ఛారణ నడుమ దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఈ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రజాపాలనలో గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి - సర్పంచ్ చిన్నం బీరప్ప



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 2(విజన్ ఆంధ్ర) : ఉప్పలపహాడ్ గ్రామంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి మంచినీటి పారిశుద్ధ్యం విద్యుత్ ఆరోగ్య0 అంగన్వాడి మరియు గ్రామంలో ఉన్నటువంటి సమస్యల పైన మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాల పైన గ్రామ సభలో ప్రజలకు వివరించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు ఆయా పార్టీల అధ్యక్షులు గ్రామసభలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అమలు

**- దొరేపల్లి గ్రామ సభలో కలెక్టర్ ప్రతీక్ జైన్.**




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 విజన్ ఆంధ్ర : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ది చేకూరుస్తామని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలోని మద్దూరు మండలం దొరేపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన గ్రామసభ కు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం వినిపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... చిన్న పిల్లాడి నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వం అన్ని సేవలను అందిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం విషయాన్ని వస్తే.. గతంతో పోలిస్తే మహిళలు ప్రయాణాలు పెరిగాయని తెలిపారు. రైతు భరోసా కింద ఎకరా కు 6 వేల చొప్పున ఇస్తోందన్నారు. భూభారతి పోర్టల్ తో భూ వివాదాలు తగ్గుతున్నాయన్నారు. జిల్లాలో ఒక్కటే రెవెన్యూ డివిజన్ ఉందని,రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్థామన్నారు. అలాగే మద్దూరు మండలం కడ కింద ఉందని, ఈ మండలంలోని ప్రతీ గ్రామానికి రెండు హైమాస్ట్ లైట్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఏప్రిల్ నుంచి మళ్ళీ కొత్త ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ఆయన చెప్పారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలందరూ సంఘాల్లో చేరాలని, అలాగే 15 నుంచి18 సంవత్సరాల వయసు కలిగిన బాలికలు కూడా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళలకు 2 నెలలకు ఒకసారి వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంఘంలోని మహిళలకు ఇన్సూరెన్స్ కూడా ఉంటుందని, ఏదైనా అనుకోని సంఘటన, లేదా ఆకస్మిక మరణం పొందిన మహిళకు 10 లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరి అని, కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు ఆధార్ తోనే ముడిపడి ఉన్నాయన్నారు. త్వరలో ప్రారంభమయ్యే ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కు ఆధార్ అవసరం అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున పథకాలతో పాటు మరో రెండు పథకాలను ప్రారంభించనుందని కలెక్టర్ వెల్లడించారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో గ్రామ, వార్డు సభలను విజయవంతం గా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు గ్రామ సభలో తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. . ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభలు నిర్భహణపై ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ మరియు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం, జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. జిల్లాలో పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామంలో కొంతమంది ఇండ్లు కోల్పోతున్నారని, వారికి కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని బాధితులు కలెక్టర్ ను కోరారు. కాగా అంతకు ముందు ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలు మరియు వివిధ సంక్షేమ పథకాల గురించి గ్రామసభలో ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. గ్రామ సభలో అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికలు,మంజూరైన నిధులు మరియు లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు, తద్వారా ప్రజలకు పూర్తి సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డిపివో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ మహేష్, ఎంపీడీవో, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మహిళా భావనలు ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 2(విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆత్మకూరు (ఎం) మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తూ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ముందుగా ఆత్మకూరు మండల కేంద్రంలోని చెరువులో గోదావరి జలాలు అలుగు పారిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మొరిపిరాల గ్రామంలో మహిళ భవనం శంకుస్థాపన చేసి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. పోలిమరాజుల బావి గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.మోదుగుగుంట గ్రామంలో మహిళ భవనం శంకుస్థాపన చేసి సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు సింగారం గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించి మహిళ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని ప్రజల సమస్యలను వినిపించుకున్నారు కాల్వపల్లి గ్రామంలో మహిళ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయగా సర్వేపల్లి గ్రామంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.అదే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోనే ముందుగా నిర్మాణం చేసిన మహిళ భవనాన్ని ప్రారంభించి సీసీ రోడ్లు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి సర్పంచులు ఆంబోజు ధనమ్మ శంకరయ్య సోలిపురం ఎల్లారెడ్డి పన్నాల వనజ సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య జిల్లాల శేఖర్ రెడ్డి బత్తిని ఉప్పలయ్య ముద్దసాని సిద్ధులు జన్నాయి కోడె నగేష్ వివిధ గ్రామాల సర్పంచులు జిల్లా నాయకులు మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.


# చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు

**- సైబర్ నేరాలపై ప్రజలకు అప్రమత్తత కీలకం**



కొత్తగూడెం, బ్యూరో ఏప్రిల్ 03( విజన్ ఆంధ్ర) : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బంది సమస్యలను తెలుసుకున్న ఎస్పీ, చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పై ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ను సందర్శించారు. జిల్లాలో నమోదైన సైబర్ నేరాల వివరాలు, కేసుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లతో సమన్వయం పాటిస్తూ అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ అశోక్, సీఐ జితేందర్, ఎస్సైలు రవి, ఉమ, జుబేదా మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పేరువంచ గ్రామసభ



కల్లూరు,ఏప్రిల్ 02(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయతీ లో గురువారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ ప్రణాళిక పైన గ్రామ సభ నిర్వహించి ప్రజా సమస్యలు గుర్తించి వాటిని పరిస్కారం మార్గం వైపు అడుగులు వేస్తామని గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ ప్రణాళిక పైన పంచాయితీ లో సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ అనూష ఆధ్వర్యంలో పేరువంచ గ్రామ పంచాయితీ కార్యాలయం లో తెలంగాణ గేయం తో మొదలు పెట్టి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అభివృద్ధి చేసిన పనులు తెలియచేస్తూ, గ్రామ సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ముఖ్యంగా గృహ జ్యోతి అందని వారికీ గృహ జ్యోతి అందించాలి అని , కరెంటు పోల్స్ గురించి, గ్రామం లో ఉన్న చేపలు చెరువు లో చేపలని ముందుగా పేరువంచ గ్రామస్తులు కి 2 కేజీ ల చొప్పున ఒక ఆదివారం ఇచ్చి తరువాత వాళ్ళు అమ్ముకోవాలి అని వార్డ్ మెంబెర్ ద్వారా సమస్య తెలపటం జరిగింది.పంచాయతీ పరిధిలో ఉన్న కొన్ని ల్యాండ్స్ సర్వే చేసేవి ఉన్నాయి అని జి పి ఓ నాగరాజు తెలిపారు. అంగన్వాడీ ప్రెగ్నెంట్ లేడీస్ కి ముందుగా గవర్నమెంట్ నుండి అందే ప్రతిదీ మెను రూపంలో వాళ్ళకి అందాలి అని లేకపోతే దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంటుంది అని గ్రామస్తులు తెలిపారు.నూతన పెన్షన్స్ గురించి తెలియచేయ్యటం జరిగింది.ఇందిరిమ్మ ఇళ్ళు లబ్ధిదారులు, రైతులకి అందిన పథకాలు గురించి తెలపటం జరిగింది.రేషన్ బియ్యం తీసుకోలేక అనారోగ్యం తో బాధపడే వారికీ ఇంటికి వెళ్లి ఇచ్చే మార్గం చెయ్యాలి అని తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి సమస్యకి పరిష్కారం చూపిస్తాం అని పేరువంచ గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తాం అని భరోసా ఇచ్చారు .

# ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం

**- సమస్యల పరిష్కారానికే గ్రామసభలు.**
**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**
**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర) : కరీంనగర్ జిల్లాలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభకు హాజరు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సమస్యల పరిష్కారానికే గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.గురువారం కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం, రైతు భరోసా సన్న బియ్యం, పింఛన్లతో పాటు ఇతరత్రా పథకాలు లబ్ధి పొందుతున్న వారి వివరాలను గ్రామసభల్లో అధికారులు వెల్లడిస్తారని తెలిపారు.పథకాల అమలులో ఏమైనా ఇబ్బందులు ఉన్నా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావచ్చని జిల్లా సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను ప్రజలంతా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.





గ్రామసభ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే మహేశ్వర్ కరీంనగర్ రూరల్ తహసిల్దార్ నర్సింగరావు, స్థానిక సర్పంచ్ సాయిళ్ళ శ్రావణి, పలువురు అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే ప్రగతి...

**- సర్పంచ్ "వంగూరి కవిత వెంకన్న"**





శాలిగౌరారం, ఏప్రిల్ 2, (విజన్ ఆంధ్ర): ప్రజాపాలనతోనే ప్రగతి సాధ్యమవుతుందని శాలిలింగోటం సర్పంచ్ "వంగూరి కవిత వెంకన్న" అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజల ముంగిటకే పాలనను అందిస్తూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా గ్రామ సభ సందడిగా సాగింది.వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల వినతులను స్వీకరించి, అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వేమారెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరవేయాలి

**- మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02,(విజన్ ఆంధ్ర) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేవేయాలని నాయకులు, అధికారుల సమన్వయంతో డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బుధవారం కార్పొరేషన్ లోని 57వ డివిజన్లో కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్ తో కలిసి వార్డు సభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం, మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు 57 వ డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరుపై వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరవేయాలనీ, మంచిర్యాల శాసన సభ్యులు



కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాలనుసారం అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని పేర్కొన్నారు. వార్డుల్లో ప్రజల నుండి పలు సమస్యల వినతులను స్వీకరించారు ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు,డివిజన్ అధికారి, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

32 వ డివిజన్ లో......

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు 32 వ డివిజన్ పరిధిలో స్థానిక లక్ష్మీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వార్డు సభ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య మంత్రి ప్రగతి సందేశంతో మొదలయ్యి, వివిధ శాఖల అధికారులతో పథకాల అమలుపై సమీక్ష ,పథకాల అమలుకు ఇంకా తీసుకోవాల్సిన సూచనలు ,ప్రజల దగ్గర నుండి పలు సమస్యలు పరిష్కారానికి వినతి పత్రాల స్వీకరణ,ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాలపైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మధుకర్ మాట్లాడుతూ 32 వ డివిజన్ అభివృద్దే లక్ష్యంగ ఇక్కడ ఏర్పాటు చేసిన వార్డు సభలో అన్ని శాఖల అధికారులను అందుబాటులో ఉంచడం జరిగిందని, వార్డు లో ఏమైనా సమస్యలు గాని, సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఎవరైన ఉన్న సంబంధిత అధికారుల ద్వారా వెంటనే పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు రెవెన్యూ,హౌసింగ్ బోర్డు,విద్యుత్,పట్టణ ప్రణాళిక,అంగన్వాడీ శాఖల అధికారులు, డివిజన్ అధికారులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి

**- మైలార్ దేవరంపల్లి గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య**

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 02 ( విజన్ ఆంధ్ర ) : గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మైలార్ దేవరంపల్లి గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య అన్నారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరుతానని ఆయన స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలో గల మైలార్ దేవరంపల్లిలో ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యక్రమంపై గ్రామ సభలో సమీక్ష నిర్వహించారు. గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫథకాల నివేదికను గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించాలని ఆయన అన్నారు. ప్రజలకు మరింతగా సేవ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి 2026 మార్చి 9 నుండి జూన్ 02 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను 99 రోజుల పాటు అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఉద్యమంలా



కొనసాగుతుందని చెప్పటానికి సంతోషిస్తున్నాను. ప్రతి అధికారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ. 500 కే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారిక పై వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు వంటి సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఏ నర్సిములు, పంచాయతీ సెక్రటరీ సరిత రెడ్డి, వార్డు సభ్యులు ప్రైమరి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, లైన్ మెన్ ఫీల్డ్ అసిస్టెంట్ ఆశవర్కర్స్, ఏఎన్ఎం, గ్రామ ప్రజలు అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సేవతో ముద్ర వేసిన శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మకు ఘన వీడ్కోలు

భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఏడాది పాటు శిక్షణ కలెక్టర్‌గా సేవలందించిన సౌరబ్ శర్మ శిక్షణ పూర్తి చేసుకుని వెళ్లుతున్న సందర్భంగా గురువారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పీవో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, శిక్షణ కాలంలో సౌరబ్ శర్మ చూపిన కృషి, నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చురుకుదనం అభినందనీయమని తెలిపారు. తాను కరీంనగర్‌లో శిక్షణ పొందిన అనుభవాలను పంచుకుంటూ, చిన్న ఉద్యోగుల నుంచి కూడా విలువైన జీవన పాఠాలు నేర్చుకోవచ్చని చెప్పారు. దివ్యాంగుల విద్యార్థుల కోసం సౌరబ్ శర్మ రూపొందించిన పాఠశాల ప్రత్యేక నమూనా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని, ఆయన సృజనాత్మకతను కలెక్టర్ అభినందించారు. ఐటిడిఏ పీవో రాహుల్ మాట్లాడుతూ, విభిన్నత కలిగిన జిల్లాలో శిక్షణ పొందడం ద్వారా సౌరబ్ శర్మ మంచి అనుభవాన్ని సంతరించుకున్నారని తెలిపారు.




శిక్షణ అనంతరం ఢిల్లీ నితి ఆయోగ్‌లో ఆరు నెలల ప్రత్యేక శిక్షణకు వెళ్లనున్నారని చెప్పారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, గిరిజన ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించడంలో ఆయన చొరవ ప్రశంసనీయమని అన్నారు. దీనిపై ప్రత్యేక ప్రాజెక్ట్ కూడా రూపొందించినట్లు తెలిపారు. సౌరబ్ శర్మ మాట్లాడుతూ, భద్రాద్రి జిల్లాలో శిక్షణ పొందడం తనకు గర్వకారణమని అన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, మాజీ కలెక్టర్ జితేష్ వి పాటిల్ మార్గదర్శకత్వం, అధికారుల సహకారంతోనే తన శిక్షణ విజయవంతమైందని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం లభించడం సంతోషంగా ఉందని తెలిపారు. అధికారులు సౌరబ్ శర్మను కష్టపడే, వినయంతో వ్యవహరించే అధికారిగా కొనియాడుతూ, భవిష్యత్‌లో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో మధు, సిపిఓ సంజీవరావు, ఏవో అనంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గనుల్లో భద్రతా ప్రమాణాలపై సమీక్ష


**- సౌత్ సెంట్రల్ రైల్వే డీఓఎం నిఖిల్ రావు పర్యటన**



కొత్తగూడెం, బ్యూరో ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర) : దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (డీఓఎం) నిఖిల్ రావు, ఐఆర్‌టీఎస్, గురువారం సింగరేణి సంస్థకు చెందిన కొత్తగూడెం ఏరియాలోని పీవీకే నం.5 ఇంక్లైన్ అండర్‌గ్రౌండ్ గని మరియు వీకేసీఎం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులను సందర్శించారు. ఈ సందర్భంగా పీవీకే నం.5 ఇంక్లైన్ అండర్‌గ్రౌండ్ గనిలో అమలవుతున్న భద్రతా చర్యలు, నాణ్యత ప్రమాణాలు, ఉత్పత్తి విధానాలు, సాంకేతిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ చేపడుతున్న చర్యలను ప్రశంసించిన నిఖిల్ రావు, భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ పర్యటన గనుల అభివృద్ధికి తోడ్పడటంతో పాటు, విభాగాల మధ్య సమన్వయం, పరస్పర అవగాహన పెంపొందించడంలో ఉపయోగకరంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్శన సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు అతిథిని సాదరంగా స్వాగతించారు. ఎస్ఓ టు జి ఎం కోటి రెడ్డి, పీవీకే నం.5 ఇంక్లైన్ మైన్ ఏజెంట్ రాంభరోస్ మహతో, మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోస్గి తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 విజన్ ఆంధ్ర జిల్లాలోని కోస్గి తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిత్యం జరిగే కార్యకలాపాల గురించి, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. అనంతరం కార్యాలయంలోని కంప్యూటర్ గది, రికార్డు గదిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎంపీడీవో శ్రీధర్, డిప్యూటీ తహశీల్దార్ పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.